ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 మహబూబాబాద్
శనివారం 6, జనవరి 2018



నేడు జిల్లాకు స్మితసబర్వాల్ రాక



మిషన్ భగీరథ పనులను పరిశీలించనున్న సీఎంవో సెక్రటరీ 7

వెంట రానున్న వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి

స్మితసబర్వాల్

నేడు జిల్లాలో.. డిప్యూటీ సీఎం పర్యటన




3

భూమి లెక్క తేలింది

జిల్లాలో జరిగిన మొదటి దశ భూ రికార్డుల ప్రక్షాళనలో 87.31శాతం భూ లెక్కింపు పూర్తయింది. కొత్తగూడ, గంగారం మండలాల మధ్య ఎలాంటి సర్వే నెంబర్లు లేకుండా 2 లక్షల ఎకరాల భూములున్నట్లు ఈ భూ సర్వేలో తేలింది. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో అత్యధికంగా అటవీభూమి ఉన్నట్లు వెల్లడైంది. సర్వే డిసెంబర్ 30వ తేదీ వరకు మొదటి దశ పూర్తి చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 5,81,661.30 ఎకరాలకు అధికారులు క్లియరెన్స్ ఇచ్చారు. ఇంకా 84,554.34 ఎకరాలకు క్లియరెన్స్ లంభిచాల్సి ఉంది. రెండోదశ భూ ప్రక్షాళన సర్వే సంక్రాంతి పండుగ తర్వాత మొదలుకానున్నట్లు తెలుస్తోంది.

– మహబూబాబాద్ అగ్రికల్చర్



- జిల్లాలో సర్వే నెంబర్లు లేని 2 లక్షల ఎకరాల భూముల గుర్తింపు
- మొదటి దశ భూ ప్రక్షాళనతో వెలుగులోకి
- 87.31శాతం భూముల సర్వే పూర్తి
- 5,81,661.30 ఎకరాలకు క్లియరెన్స్
- సంక్రాంతి తర్వాతే ప్రారంభంకానున్న రెండోదశ సర్వే

11

ఊపందుకున్న యాసంగి పనులు

4

- ఇప్పటి వరకు వేసింది 4691 హెక్టార్లు
- ఈ సారి తగ్గనున్న వరి విస్తీర్ణం
- పెరిగిన మొక్కజొన్న విస్తీర్ణం



మహబూబాబాద్ శివారులో వరినాట్లు వేస్తున్న రైతులు



గొర్రుకొడుతున్న రైతులు

విద్యాశాఖలో జూటా క్లైయిమ్..!

11

- విచారణ నివేదికలో బట్టబయలు
- తాజాగా రికవరీ రూ.లక్ష పైనే
- ఎంఈవోకు రీజినల్ అధికారి అండ..?
- టీచర్లపై చర్యలకు సిఫార్సు కలకలం..

జంతు గణనకు రంగం సిద్ధం

- ఈ నెల 22 నుంచి ప్రారంభించనున్న అటవీశాఖ
- 29 వరకు వారం రోజుల పాటు సాగనున్న లెక్కింపు
- శిక్షణలో నిమగ్నమైన అటవీశాఖ సిబ్బంది

8

మానుకోట స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలి



- ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుదాం
- ప్రజలకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిలుపు
- తడి, పొడి చెత్తను వేరుచేయడంపై పట్టణంలో అవగాహన ర్యాలీ

4

మహబూబాబాద్ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

పోలీసుల అదుపులో ఎన్డీ దళకమాండర్ రాంబాబు..!

ధ్రువీకరించని బయ్యారం పోలీసులు

2

మార్కెట్ ఉద్యోగులకు పదోన్నతి

వరంగల్ టౌన్, జనవరి 5 : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో అసిస్టెంట్ సెక్రెటరీలుగా పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. అసిస్టెంట్ సెక్రెటరీ ఓని కుమారస్వామి పదోన్నతిపై ములుగు మార్కెట్ కార్యదర్శిగా, మరో అసిస్టెంట్ సెక్రెటరీ బియాబానీ పదోన్నతిపై కొడకండ్ల మార్కెట్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

కేటీపీపీ రెండో దశలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

గణపురం(జయశంకర్ జిల్లా), జనవరి 5 : గణపురం మండలం చెల్పూర్‌లోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు(కేటీపీపీ) రెండో దశ 600 మెగావాట్ల ప్లాంటులో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైనట్లు కేటీపీపీ సీఈ విజిరావత్ మంగేష్‌కుమార్ తెలిపారు. ఈ నెల 1వ తేదీన బాయిలర్ ట్యూబ్ లీకేజీ కావడంతో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసిన విషయం తెలిసిందే. దీంతో మూడు రోజులు మరమ్మతులు చేపట్టి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు సీఈ తెలిపారు.

కొనసాగుతున్న బిల్ట్ కార్మికుల దీక్షలు



కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

మంగపేట(జయశంకర్ జిల్లా), జనవరి 5 : మంగపేట మండలం కమలాపురంలోని బిల్ట్ కర్మాగారంలో పనిచేస్తున్న రెగ్యులర్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు శుక్రవారం నాటికి 28వ రోజుకు చేరుకోగా కార్మికులు ఆముదాల లక్ష్మారెడ్డి, మాత కృష్ణ, చిరుత వెంకటయ్య, గోస్కుల మల్లయ్య, గట్టు యాదగిరి కూర్చోగా, సంఘీభావంగా క్లరికల్ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కాగా, రోజువారీ వంటావార్పులో భాగంగా పోస్టల్ ఉద్యోగులు సయ్యద్‌మీర్, రమేష్ కుమార్, మెడికల్ షాపు యజమాని ఎమ్డీ.గఫార్‌లు కార్మికులకు అన్నదానం చేశారు.

వరంగల్ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లకు సీసీఐ సిద్ధం

వరంగల్ టౌన్, జనవరి 5 : వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) వ్యాపారులతో పోటీ పడి కమర్షియల్ పత్తి కొనుగోళ్లు చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ మేరకు శుక్రవారం సీసీఐ అధికారులు మార్కెట్ చైర్మన్ కొంపల్లి ధర్మరాజు, కార్యదర్శి పోలెపాక నిర్మలను కలిసి పత్తి కమర్షియల్ కొనుగోలుకు వస్తున్నామని తెలిపారు. మార్కెట్‌కు లూజు రూపంలో వచ్చిన పత్తిని కొనుగోలు చేసి నాలుగు రోజుల్లో డబ్బులు బ్యాంకు ఖాతాలో పడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీసీఐకి అమ్మదలిచిన రైతులు నేరుగా లేదా కమీషన్ ఏజెంట్ల ద్వారా సంప్రదిస్తే పత్తి కొనుగోలు చేస్తామని తెలిపారు.

మేడారం జాతరపై సర్కారు నిర్లక్ష్యం

» హైదరాబాద్‌కే పరిమితమైన సమీక్షలు » మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి

వడ్డేపల్లి(హన్మకొండ), జనవరి 5 : దేశంలోనే అతిపెద్దదైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. హన్మకొండ వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్ట్‌మెంట్‌లోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం జాతరను మూడు రోజుల వ్యవధిలోనే కోటికి పైచిలుకు భక్తులు దర్శించుకోనున్నందున సమీక్షలనుహైదరాబాద్‌లోనే నిర్వహిస్తూ ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మేడారం జాతర పనులను సమీక్షించేందుకు మంత్రులు కడియం శ్రీహరి, చందూలాల్‌కు సమయం లభించడం లేదా? అని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణే తప్ప ఇప్పటి వరకు మేడారం జాతర జరిగే ప్రాంతాన్ని మంత్రులు సందర్శించిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. మేడారం జాతరకు జాతీయ హోదా తీసుకొస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా ప్రయత్నాలు చేసిన దాఖలాలు లేవని ఆయన విమర్శించారు.

తమ పార్టీ ఎమ్మెల్యేల మాటలు వినలేదనే అక్కసుతోనే జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాల కలెక్టర్లు ఆకునూరి మురళి, ప్రీతిమీనా, శ్రీదేవసేనలను బదిలీ చేశారని గండ్ర విమర్శించారు. క్రమశిక్షణ గల కలెక్టర్లను బదిలీచేయడం టీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. మేడారం జాతరకు సంబంధించిన పనులను నామినేషన్ పద్ధతిలో టీఆర్ఎస్ నేతలకు కట్టబెట్టలేదని కలెక్టర్ మురళిని బదిలీ చేశారని విమర్శించారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇసుక మాఫియాకు అడ్డాగా మారిందని తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ప్రధాని మోదీ దగ్గరికే తీసుకెళ్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ మాట తప్పారని అన్నారు. వర్గీకరణకోసం ఉద్యమం చేస్తున్న మంద కృష్ణ మాదిగను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం దుర్మార్గమని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మేడారం జాతరకు రాహుల్‌గాంధీ?

తాడ్వాయి మండలంలోని మేడారం జాతరకు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీని ఆహ్వానించామని గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. రాహుల్‌గాంధీని తీసుకువచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు గండ్ర జ్యోతి, నమిండ్ల శ్రీనివాస్, వీసం సురేందర్‌రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఎన్డీ దళకమాండర్?

బయ్యారం(మహబూబాబాద్ జిల్లా), జనవరి 5 : ఎన్డీ చంద్రన్న వర్గానికి చెందిన దళకమాండర్ సూర్నపాక భద్రయ్య అలియాస్ రాంబాబును బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం... రాంబాబు సుమారు 12 సంవత్సరాల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లాడు. కొంతకాలం దళకమాండర్లు అశోక్, సూర్యం వద్ద సభ్యునిగా పనిచేసిన రాంబాబు ఇటీవల కాలం నుంచి బయ్యారం ఏరియా దళకమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆరోగ్యం బాగోలేక నెల రోజుల నుంచి స్వగ్రామమైన బయ్యారం మండలం కోయగూడెంలోనే ఉంటున్న రాంబాబును పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రాంబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు ధృవీకరించడం లేదు.

రాంబాబును కోర్టులో హాజరుపర్చాలి..

అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉన్న రాంబాబును పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఎన్డీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్కె ముక్తార్‌పాషా పేర్కొన్నారు.పోలీసులు రాంబాబును వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. బయ్యారం మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీని టార్గెట్ చేస్తూ అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజా ఉద్యమాలు చేపడుతున్న ఎన్డీపై నిర్బంధం ప్రయోగించడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మదార్, వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇద్దరు మావోయిస్టుల అరెస్టు

ఏటూరునాగారం రూరల్ (జయశంకర్ జిల్లా), జనవరి 5 : మావోయిస్టు పార్టీకి చెందిన ప్లాటూన్ కమాండర్, మిలీషియా సభ్యుడిని ఏటూరునాగారం పోలీసులు అరెస్టు చేశారు. ఏటూరునాగారంమండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో ఏఎస్పీ రాహుల్‌హెగ్డే వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా బైరన్‌గడ్ తాలూకా ఉర్రెం గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ ప్లాటూన్ కమాండర్ మడివి పాండే అలియాస్ సుశీల అలియాస్ లక్ష్మి, మిలీషియా సభ్యుడు రమేష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

వెంకటాపురం(నూగూరు) పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ వెంకటాపురం పరిసర ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో తచ్చాడుతుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురిని విచారించగా ఇద్దరు మావోయిస్టులుగా, మరొకరు సాధారణ మహిళగా నిర్ధారణ అయిందని తెలిపారు. అటవీ ప్రాంతంలో లక్ష్మి భుజానికి గాయం కావడంతో చికిత్స నిమిత్తం భీమవరంకుచెందిన మిలీషియా సభ్యుడు రమేష్, ఆమె వదినతో కలిసి ఛత్తీస్‌గడ్ వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారని ఏఎస్పీ తెలిపారు.



ప్లాటూన్ కమాండర్, మిలీషియా సభ్యుడి అరెస్టు చూపుతున్న ఏఎస్పీ రాహుల్‌హెగ్డే

పాండే అలియాస్ లక్ష్మి పలు సంఘటనల్లో పాల్గొందని, 2015 జనవరిలో వాజేడు మండలం టేకులగూడెం గ్రామం వద్ద రోడ్డు పనులకు సంబంధించిన వాహనాలనుతగులబెట్టడం, అదే సంవత్సరం మేలో జెల్ల అటవీ ప్రాంతంలో కోడిజుట్టు గుట్ట వద్ద పోలీసులతో జరిగిన ఎదురుకాల్పులు, 2017 మార్చిలో పాలెం ప్రాజెక్ట్ వద్ద పోలీసులను చంపడానికి అమర్చిన మందుపాతర, అదే ఏడాది డిసెంబర్‌లో పీఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా పోలీసులను హతమార్చడానికి కొత్తపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద గోడపత్రికల కింద అమర్చిన బాంబు ఘటనలో ప్రధాన నిందితురాలని ఏఎస్పీ తెలిపారు. వారి వద్ద ఉన్న విప్లవ సాహిత్యంతో పాటు రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. లక్ష్మి 2009లో మావోయిస్టుల్లో చేరిందని చెప్పారు. 2015 నుంచి మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అలియాస్ దూలదాదాకు టీంలో ప్లాటూన్ కమాండర్‌గా పనిచేస్తుందని ఏఎస్పీ రాహుల్‌హెగ్డే వివరించారు.ఈసమావేశంలో వెంకటాపురం(నూగూరు) సీఐ రవికుమార్, ఎస్సై కుమార్ పాల్గొన్నారు.

రవి హత్య కేసును చేధించిన పోలీసులు

» భార్య, కుమారుడి అరెస్టు, రిమాండ్

గణపురం (జయశంకర్ జిల్లా), జనవరి 5 : గణపురం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు. తండ్రి పాలిట కొడుకే కాలయముడై కాటికి పంపాడు. కొడుకును అడ్డుకోవాల్సిన తల్లి భర్త హత్యకు పురికొల్పింది. గణపురం పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ములుగు సీఐ మినుకూరి సాయిరమణ నిందితుల అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. గణపురంకు చెందిన గడ్డం రవి (50) గతడిసెంబర్ 31న మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య జమునతో గొడవ పడ్డాడు. రవి కోపంతో ఇంట్లో కిరోసిన్ చల్లి జమునపై కూడా పోసే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె తప్పించుకొని బయటికి వచ్చి చిన్న కుమారుడు వినోద్‌కు ఫోన్ చేసింది.



స్టేషన్‌లో తల్లికొడుకు అరెస్టు చూపిస్తున్న పోలీసులు

వినోద్ ఇంటికి వెళ్ళే సరికి తండ్రి లేకపోవడంతో ఫోన్ చేసి పిలిపించాడు. ఆయన రాగానే పక్కనే ఉన్న బీరుసీసాతో తలపై కొట్టడంతో కుప్పకూలిపోయాడు. ఆందోళన చెందిన వినోద్, తల్లి జమున పారిపోయే క్రమంలో రవి బతికితే మనల్ని చంపేస్తాడని కొడుకును హెచ్చరించడంతో ఇంట్లో ఉన్న గొడ్డలితో తలపై బాదారు. రక్తపుమడుగులో అతన్ని వదిలేసి తల్లి కొడుకు తమ పంట పొలం వద్దకు వెళ్ళి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, బట్టలను వదిలేసి పరారయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు, బంధువులు రవిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్ళగా ఈ నెల 1వ తేదీన మృతి చెందాడు. నిందితురాలు జమున తల్లిగారి ఇల్లైన వరంగల్ రూరల్ జిల్లాలోని నల్లబెల్లి మండలం రామతీర్థం శివారు అరవయ్యపల్లికి పారిపోయింది. ఈ క్రమంలో గణపురం బస్టాండ్‌లో తల్లీ కొడుకు శుక్రవారం ఉండగా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఈ సమావేశంలో ఏఎస్సైలు షాఖాన్, యాకూబ్‌అలీ, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



అర్పనపల్లిలో దాడిలో తీవ్రంగా గాయపడిన బీరయ్య

బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మీద రాళ్లతో దాడి

కేసముద్రం, జనవరి 5 : కేసముద్రం మండలం అర్పన పల్లి గ్రామంలో శుక్రవారం మోటార్‌సైకిల్‌పై వెళుతున్న దయ్యాల బీరయ్యపై కొందరు వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. బాధితుడి బంధువులు తెలిపిన ప్రకారం...బీరయ్య మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు రాళ్లతో దాడి చేయడంతో ఆయన కిందపడ్డాడు. ఆ వెంట కర్రలతో దాడి చేసి పరారయ్యారు. ఈ దాడిలో తలకు బలమైన గాయాలయ్యాయి. ఆయన్ను 108వాహనంలో తొలుత మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కన్నుంచి వరంగల్‌కు తరలించారు. భూతగాదాల నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

వరంగల్ జిల్లా :
అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన వడియార మల్లిఖార్జునుడు (సేవా రత్న అవార్డ్ గ్రహీత).

వైద్యానికి దారి తీసిన విధానం



గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. తీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

06, 07, 08 తేదీల్లో వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కల గుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ. 90/- మాత్రమే, పెద్దపులిపిరికి అదనం. షుగర్ వ్యాధిగ్రస్తులకు కుడా ఈ వైద్యం చేయబడును. ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9849628485**ను సంప్రదించగలరు.

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అద్ది మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 15 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

సబ్సిడీ గొర్రెల క్రయ,విక్రయం కేసులో

ముగ్గురి నిందితుల అరెస్ట్

మరిపెడ, జనవరి 5 : సబ్సిడీ గొర్రెల క్రయ, విక్రయాలకు పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తొర్రూరు డీఎస్పీ రాజారత్నం తెలిపారు. శుక్రవారం మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాళ్లవూకల్‌కు చెందిన బోయిన వెంకన్న మహబూబాబాద్ శివారు పర్వతగిరి గ్రామానికి చెందిన విజయ్ నుంచి 55 సబ్సిడీ గొర్రెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటితో మరో 27 సాధారణ గొర్రెలను కొనుగోలు చేసి రెండు డీసీఎంలో తాళ్లవూకల్‌కు తరలించినట్లు తెలిపారు. ఈమేరకు విశ్వసనీయంగా అందిన సమాచారంతో పోలీసులకు అందిన సమాచారంతో సీఐ శ్రీనువాస్, ఎస్సై ప్రసాదరావు, హెడ్ కానిస్టేబుల్ బిచ్యానాయక్, పీసీలు కుమార్, సమ్మలాల్‌లు గ్రామానికి చేరుకుని గొర్రెలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కాగా నిందితులు బోయిన వెంకన్న, డీసీఎం డ్రైవర్లు మెరుగు బిక్షపతి, శ్రీశైలం అంజిబాబులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పీసీలు మంగీలాల్, మదార్, రమేష్‌లున్నారు.



నిందితులను మీడియాకు చూపుతున్న డీఎస్పీ రాజారత్నం, సీఐ శ్రీనువాస్

బెల్లం విక్రయం కేసులో ఆరుగురి

బైండోవర్

నెల్లూరు నుంచి తెస్తుండగా 150కేజీల బెల్లం పట్టివేత

కురవి, జనవరి 5 : కురవి మండలం ఉప్పరిగూడెం తండాకు చెందిన ఆరుగురు బెల్లం విక్రయదారులను పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా నుంచి తండాకు చెందిన గుగులోత్ సైదులు, గుగులోత్ రాజేష్, గుగులోత్ మంగ్తీ, గుగులోత్ రవి, బానోత్ రమేష్, లూనావత్ వినోద్‌లు ఒక్కొక్కరు 30కేజీల చొప్పున, 150కేజీల బెల్లాన్ని, 20కేజీల పట్టికను కొనుగోలుచేశారు. అక్కడి నుంచి రైలుమార్గం ద్వారా ఖమ్మంకు తీసుకువచ్చి, ఆటోలో ఉప్పరిగూడెంకు తీసుకువచ్చారు. బెల్లం దిగిన సమాచారం అందడంతో ఎక్సైజ్ పోలీసులు అక్కడకు చేరుకుని బెల్లాన్ని, ఆరుగురు విక్రయదారులను పట్టుకున్నారు. నెల్లూరులో రూ.30కి కొన్న బెల్లాన్ని ఇక్కడ రూ.100నుంచి రూ.120వరకు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో డిగ్రీ, బీఈడీ చదివిన వారు, పోటిపరీక్షలు రాసిన వారు ఉండటంతో మొదటి తప్పగా భావించి, రూ.2లక్షల వ్యక్తిగత బాండ్‌లు, షూరిటీలతో తహసీల్దార్ జన్ను సంజీవ ఎదుట హాజరుపర్చారు. తిరిగి బెల్లాన్ని విక్రయిస్తే రూ.2లక్షల జరిమానా విధిస్తామని విక్రదారులను హెచ్చరించారు.

నేడు జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

మహబూబాబాద్‌టౌన్, జనవరి5 : మహబూబాబాద్ పట్టణ శివారు ఈదూలపూసపల్లి రోడ్‌లో నిర్మించిన చిల్డ్రన్ పార్కును ఈనెల 6న మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి తెలిపారు. మునిసిపల్ గ్రీన్‌ల్యాండ్‌లో నిర్మించిన చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతారని చెప్పారు.

ఊపందుకున్న యాసంగి పనులు





మహబూబాబాద్ శివారులో వరినాట్లు వేస్తున్న రైతులు

- ఇప్పటి వరకు వేసింది 4691 హెక్టార్లు...
- ఈ సారి తగ్గనున్న వరి విస్తీర్ణం
- పెరిగిన మొక్కజొన్న విస్తీర్ణం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 4 : మహబూబాబాద్ జిల్లాలో ఈ యాసంగిలో వరినాట్లు వేయడం ఊపందుకుంది. జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 12885 హెక్టార్లు సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 4691 హెక్టార్లలో వరి నాటు వేశారు. గత ఖరీఫ్‌లో వరి వేసి అగ్గితెగులు, సుడి దోమ, తెల్లదోమ తెగుళ్లు సోకి పూర్తిగా వరి ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులు ఈ యాసంగిలోనైనా ధాన్యం పండి చేసిన అప్పులు తీర్చవచ్చుననే ఆశతో వరిని సాగు చేస్తున్నారు. జిల్లాలో ఈ యాసంగి కాలంలో వివిధ చెరువుల్లో నీటి జలాలు ఇంకిపోతుండడం, అగ్గితెగులు వల్ల ఈ సారి వరిసాగు విస్తీర్ణం తగ్గనుంది.

జిల్లాలో విస్తీర్ణం ఇలా..

వ్యవసాయశాఖ జిల్లాలో మహబూబాబాద్, మరిపెడ అగ్రికల్చర్ డివిజన్‌లుగా విభజించింది. 16 మండలాల్లో వరి సాధారణ విస్తీర్ణం 12885 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 4691 హెక్టార్లలో వరి సాగు చేశారు. పచ్చజొన్నలు 1564 హెక్టార్ల విస్తీర్ణంకు గాను 781, మొక్కజొన్న 5379 విస్తీర్ణం కాగా ఇప్పటి వరకు 8738 హెక్టార్లలో సాగు చేశారు. సుమారు వెయ్యి హెక్టార్లు మొక్కజొన్న విస్తీర్ణం పెరిగింది. కందులు 122 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా 10 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. పెసళ్లు 4298 హెక్టార్లకు గాను 1145 హెక్టార్లు, మినుములు 685 హెక్టార్లకు గాను 152 హెక్టార్లు విస్తీర్ణంలో వేశారు. అయితే మిర్చి గత ఖరీఫ్‌లో 5649 హెక్టార్లకు గాను 3220 హెక్టార్లలో వేయగా ఇప్పటి వరకు పంట కొనసాగుతోంది. వేరుశనగ కాయ కూడ గత ఖరీఫ్‌లో 10447 హెక్టార్లలో వేయాల్సి ఉండగా 9220 హెక్టార్లలో వేయగా ఇప్పటి వరకు ఈ పంట కూడ కొనసాగుతోంది. ప్రస్తుతం వేరుశనగకాయ కొంతమేరకు పీకే దశలో ఉంది. కాగా ఈ సారి చెరువుల్లో నీరు తగ్గుముఖం పట్టడంతో ఈ యాసంగిలో వరి విస్తీర్ణం తగ్గనుంది.

జిల్లాకు ఎరువుల కేటాయింపు..

మహబూబాబాద్ జిల్లాకు అవసరమైన ఎరువులను యాసంగి పంట కోసం కేటాయించారు. జిల్లాలో యూరియ 7971 మెట్రిక్ టన్నులు అవసరం కాగా డీఏపీ 4794, కాంప్లెక్స్ ఎరువులు 4437, ఎంవోపీ 2749, సింగిల్ పాస్పెట్ 1711 మెట్రిక్ టన్నులు జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ కేటాయించారు.

బీరవెల్లి పుల్లారెడ్డి సేవలు మారువలేం

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

గూడూరు రూరల్, జనవరి 5 : గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో బీరవెల్లి పుల్లారెడ్డి చేసిన సేవలు మారువలేమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో శుక్రవారం పుల్లారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి డిప్యూటి సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరై పుల్లారెడ్డి చిత్రపటాన్ని నివాళ్లర్పించారు. పుల్లారెడ్డి కుమారులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ పుల్లారెడ్డి సుధీర్ఘ రాజకీయ జీవితంలో అభివృద్ధిపైనే ఎక్కువగా దృష్టి సారించారన్నారు. పేద వర్గాల అభివృద్ధే ఆయన అభిమతమని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల్లో పని చేసి మచ్చలేని నాయకుడిగా పేరు పొందారని పేర్కొన్నారు. పుల్లారెడ్డి ఆశయ సాధన కోసం పాటు పడాలని కోరారు.

ఉపముఖ్యమంత్రి వెంట ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్, బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, జడ్పీ చైర్మన్ గద్దల పద్మ, పుల్లారెడ్డి కుమారులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత, జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, జడ్పీటీసీ ఖాసీం, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగుర్ల వేంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు, డీఎస్పీ నరేష్ కుమార్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నాయిని ధర్మారెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వేం వేంకటకృష్ణారెడ్డి, దామెర నర్సయ్య, కంకటి నర్సయ్య, సర్పంచ్ తులసీరాం ఉన్నారు.



గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో పుల్లారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

108,102 సర్వీస్‌లపై డీఎం అండ్ హెచ్‌వో సమీక్ష

మహబూబాబాద్ క్రైం, జనవరి5 : జిల్లా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108,102ల పనితీరుపై డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శ్రీరాం శుక్రవారం సమీక్ష నిర్వహించారు. 108,102 అత్యవసర సేవ వాహనాలు ఎంత మందికి ఉపయోగపడుతున్నాయో సిబ్బందిని వివరాలను అడిగితెలుసుకున్నారు. 108, 102 సంబంధించిన రికార్డులను డీఎం అండ్‌హెచ్‌వో పరిశీలించారు. వాహనాల్లో అత్యవసర సేవలకు ఉపయోగపడే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ... జిల్లాలోని మారుమూల గ్రామాల్లో ప్రసవాలకు వచ్చే మహిళలు, రోడ్డు ప్రమాదాలు సంభవించిన సమయాల్లో ఫోన్ ద్వారా సమాచారం అందుకున్న వెంటనే వారికి సేవలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడేందుకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో 108 వరంగల్ ప్రోగ్రాం మేనేజర్ నరేందర్, ఎమర్జెన్సీ మెడికల్ ఎక్జిక్యూటివ్‌లు సాగ్రమాట్, శ్రీకాంత్, 108,102 సిబ్బంది పాల్గొన్నారు.

పూత, కాత లేదని మిర్చి రైతుల ధర్నా

నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

రైతులకు అండగా ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 5 : మిర్చి తోటలు వేసిన అవి ఏపుగా పెరిగి పూత పూయలేదని, కాత కాయలేదని, దాంతో తీవ్రంగా నష్టపోయామని మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి, బయ్యారం మండలంలోని గౌరారం శివారు కోడిపుంజుల తండాకు చెందిన మిర్చి రైతులు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస రైతు సేవా కేంద్రం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కంబాలపల్లికి చెందిన కొత్త రమణారెడ్డి, వెలుగు రాంరెడ్డి, కస్తూరి రాంరెడ్డి, అల్వాల అనందం, సురేష్, సైదులు, బిక్షంరెడ్డి, గుత్త రమణారెడ్డి, కోడిపుంజుల తండాకు చెందిన దారావత్ వెంకన్న, శంకర్, పోశాని వెంకన్న, లక్ష్మాలు మిర్చి వేసి నష్టపోయామని ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు బోడ లక్ష్మణ్, భీమాలు అక్కడికి వచ్చి రైతులకు మద్దతు పలికి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత 5 నెలల క్రితం ఓ ప్రముఖ కంపెనీకి చెందిన హైబ్రిడ్ విత్తనాలు ఖరీదు చేసి కంబాలపల్లిలో 10 ఎకరాలు, కోడిపుంజుల తండాలో ఐదున్నర ఎకరాలు మిర్చి వేశారని చెప్పారు. ఇప్పటి వరకు పిచికారి మందులు కొట్టిన ఫలితం లేదని, పూత, కాత లేకుండ చెట్లు ఏపుగా పెరిగాయని, నకిలీ మిర్చి విత్తనాల వల్లే ఇలా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి రూ.30 నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టామని ఆరోపించారు. శ్రీనివాస ఎరువుల దుకాణం యజమాని శ్రీనివాస్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రైతులు, నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, మండల వ్యవసాయాధికారి కె.రామారావు ధర్నా వద్దకు వెళ్లారు. రైతుల నుంచి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు స్వీకరించి మిర్చి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఇంకా సుధాకర్, శ్రీనివాస్, కిరణ్ పాల్గొన్నారు.



మానుకోట పట్టణంలోని శ్రీనివాస రైతు సేవా కేంద్రం ముందు ధర్నా చేస్తున్న మిర్చి రైతులు

మానుకోట స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలి

ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుదాం

ప్రజలకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిలుపు

మహబూబాబాద్ టౌన్, జనవరి 5 : పారిశుధ్యాన్ని నివారించి స్వచ్ఛ మానుకోటగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తడి పొడి చెత్త వేరు చేయడం, ఘనవ్యర్థ పదార్థాల నిర్మూలనపై శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా ఆస్పత్రి వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ దామోదర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ తహసీల్ సెంటర్, శ్రీనివాస సెంటర్, ఆర్యూబీ మీదుగా మదర్‌థెరిస్సా సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛ మానుకోట కోసం అందరు కృషి చేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుదామని చెప్పారు. జేసీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని చెప్పారు. రోడ్లపై చెత్త వేయకుండా ఇళ్లలోనే తడిపొడి చెత్తను వేర్వేరు బుట్టలో వేసి మునిసిపాలిటీ వాహనాల్లో వేయాలని సూచించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమ మాట్లాడుతూ పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దే విధంగా పాలక మండలి, అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మునిసిపల్ కమిషనర్ ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో గండికోట భాస్కర్‌రావు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ భీంసాగర్, మునిసిపల్ అధికారులు కృష్ణలాల్, రాజన్న, ఉపేందర్, సోయేల్, అవినాష్, వార్డు కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, ఎమ్డీ ఫరీద్, చౌడవరపు రంగారావు, డోలి లింగుబాబు, పెద్ది సైదులు, గోగుల రాజు, శాబీర్, సింగు రమేష్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో జేసీ దామోదర్ రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, సిబ్బంది, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
తరుణి THARUNI
www.andhrajyothy.com
మహబూబాబాద్
శనివారం
6 జనవరి 2018



ఏఈవో శ్రీకన్య



జీవితం అంటే పూలబాట కాదు.. ఎన్నో ముళ్లుంటాయి.. రాళ్లుంటాయి. వాటన్నింటిని అధిగమించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అండగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది ఆ యువతి. తండ్రి సింగరేణి ఉద్యోగి అయినా అనారోగ్యంతో ఉద్యోగం చేయ లేని పరిస్థితి. ముగ్గురు ఆడపిల్లలైనా మనో ధైర్యం కోల్పోకుండా ఉన్నత చదువులు చదివించిన తండ్రి రుణం తీర్చుకునేందుకు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. కుటుంబ పాలన మోస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఏఈవో పోతరవేని శ్రీకన్య విజయగాథ ఆమె మాటల్లోనే..

లక్ష్యం సాధించా

స్ఫూర్తి

- అమ్మాయిలమని అమ్మనాన్న చింతించలేదు..
- కష్టాలకోర్చుకుని ఉన్నత చదువులు చదివించారు
- రైతులకు సేవ చేయాలనే వ్యవసాయశాఖలో ఉద్యోగం
- తండ్రి అనారోగ్యంతో కుటుంబ పోషణ నాపై పడింది
- అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి..
- చిట్యాల మండలం వొడితెల ఏఈవో పోతరవేని శ్రీకన్య

మాది కరీంనగర్ జిల్లా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామం. నాన్న పోతరవేని కుమార్ సింగరేణి ఉద్యోగి. అమ్మ స్రవంతి గృహిణి. మేం ముగ్గురం ఆడ పిల్లలమే. అందరికంటే చిన్నదాన్ని నేనే.

సింగరేణి ఉద్యోగం చేసే మా నాన్న చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకవచ్చేవారు. ఉద్యోగంతో పాటు సొంతూరులో వ్యవసాయం కూడా చేసేవారు. ఏ రోజు మా నాన్న అమ్మాయిలమని దిగులుచెందకుండా మమ్ములను ఉన్నత చదువులు చదివించారు. మా పెద్దక్క అనూషను పీజీ వరకు చదివించి వివాహం చేశారు. చిన్నక్క శిరీష ప్రస్తుతం హన్మకొండలో ఎంసీఏ చేస్తోంది. నేను 1నుంచి 10వ తరగతి వరకు భూపాలపల్లిలోని సాధన హైస్కూల్‌లో చదివాను. 10వ తరగతిలో 9.8 జీపీఏ రావడంతో డిప్లొమాలో ఫ్రీ సీటు వచ్చింది. దీంతో జగిత్యాలలో 2013-15 సంవత్సరంలో డిప్లొమా పూర్తి చేశాను. కోర్సు పూర్తవగానే 2016లో ఏఈవో ఉద్యోగం సాధించేందుకు దరఖాస్తు చేసుకొని తొలుత హన్మకొండలో కోచింగ్ తీసుకున్నాను. మొదటి ప్రయత్నంలో చేరువకు దగ్గరలో విఫలమయ్యాను. ఏమాత్రం నిరాశ చెందకుండా 2017లో వెలువడిన నోటిఫికేషన్‌లో ఉద్యోగం సాధించాలనే తపనతో ఇంటి దగ్గరే ఉండి ప్రయత్నం చేసి రెండోసారి విజయం సాధించాను. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో అమ్మ నాన్న కళ్లలో ఆనందాన్ని చూశాను.

రైతుల కష్టాలు స్వయంగా చూస్తున్నా..

మాది మధ్యతరగతి కుటుంబం కావడంతో నాన్న సింగరేణి ఉద్యోగి అయినప్పటికీ మాకు ఏ లోటు రావద్దనే ఉద్దేశంతో వ్యవసాయం కూడా చేసేవారు. అప్పుడు నాన్న కష్టం తెలిసినా ఎప్పుడు వ్యవసాయ పనులకు వెళ్లలేదు. ఏఈవోగా ఉద్యోగం వచ్చాక రైతుల కష్టాలు స్వయంగా చూస్తున్నా. విధుల్లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్తుంటే రైతుల బాధలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే చాలా సంతృప్తిగా ఉంది.

అన్నీ తానై..

ముగ్గురు అమ్మాయిలమైనా మాకు ఏ లోటు లేకుండా పెంచి చదివించిన మా నాన్నకు మైనింగ్‌లో జరిగిన ఘటనలో కాలుకు గాయమైంది. భూపాలపల్లిలోని 8వ గనిలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో మైనింగ్‌లో జరిగిన ఓ ఘటనలో కాలు ఫ్యాక్చర్ అయింది. దీంతో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేసి కాలులో రాడ్ వేశారు. సంవత్సరంపాటు అలాగే కొనసాగిన నాన్న కాలుకు ఈ మధ్య కాలంలోనే నొప్పి అధికమవడంతో ఆరు నెలల క్రితం మళ్లీ ఆపరేషన్ చేసి రాడ్ తీయించాము. దీంతో ఒకే కాలుపై బరువు పడడంతో ఆ కాలుకు కూడా నొప్పి మొదలైంది. ప్రస్తుతం నాన్న నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. కుటుంబ పోషణ అంతా నాపైనే పడింది. నేను చేస్తున్న ఉద్యోగం ద్వారా వచ్చే జీతంతోనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. తల్లిదండ్రులకు దగ్గరగా ఉండి వారి ఆలనాపాలన చూసుకోవడం ఆనందంగా ఉంది. నేటి సమాజంలో అమ్మాయిలమని ఎవరూ కుంగిపోకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే అనుకున్నది సాధించవచ్చు. అబ్బాయిలకు దీటుగా అన్నిరంగాల్లో రాణించవచ్చు.

- కృష్ణకాలనీ(జయశంకర్ జిల్లా)



పథకం

ప్రతీ సభ్యురాలికి లబ్ధి..

స్త్రీనిధి

స్త్రీనిధి పథకం ప్రారంభమై 60నెలలు కావస్తోంది. ఈ పథకం ద్వారా మహిళ సంఘంలో ప్రతీ ఒక్క సభ్యురాలికి లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తోంది ప్రభుత్వం. మహిళలు ఒక సంఘంగా ఏర్పడాలంటే పదిమంది సభ్యులుండాలి. ఈ పథకం ద్వారా కొత్తగా ఏర్పడిన సంఘం ప్రతి నెల 100రూపాయలు సంఘం పేరు మీద పొదుపు చేస్తే తర్వాతి నెల నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు గాను సంఘంలోని ప్రతీ సభ్యురాలికి సుమారు లక్షరూపాయలను టిని మైక్రో పేరిట రుణాలను మంజూరు చేస్తుంది. తీసుకున్న రుణానికి కేవలం 12శాతం వడ్డీతో నెలవారీగా చెల్లించుకోవచ్చు. అంతే కాకుండా పాడి గేదెలు, ఆవులు, గొర్రెలను పొందేందుకు ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తుంది. ఈ పథకం సంఘంలోని సభ్యులకు ఆరోగ్య పరంగా ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే ఇరవై ఐదు వేల నుంచి లక్షరూపాయల వరకు తక్షణ రుణ సదుపాయం కల్పిస్తుంది. రుణ సదుపాయం దరఖాస్తుచేసుకున్న 48గంటల్లో దరఖాస్తుదారునికి(సంఘంలోని సభ్యురాలికి) అందుతుంది. వీటితో పాటు బ్యాంక్ లింకేజి రుణాల ద్వారా ప్రతి సంఘానికి రెండు నుంచి మూడు లక్షల వరకు అందిస్తుంది.

- మహదేవ్‌పూర్ రూరల్

సలహా

గర్భిణులు హైబీపీతో జాగ్రత్త..



గర్భం దాల్చిన మహిళలకు బీపీ, థైరాయిడ్ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. హైబీపీ వచ్చిన సందర్భంలో సకాలంలో స్పందించనట్లయితే ఫిట్స్‌వచ్చి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ సమస్య వచ్చినప్పుడు తలనొప్పి, వాంతులు, కాళ్లనొప్పులు, కళ్లు మసకబారడం, సరిగ్గా కనిపించకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే దగ్గరలోని స్త్రీ వైద్యనిపుణులను సంప్రదించాలి. మొదటి కాన్పు, థైరాయిడ్ ఉన్నవారికి, కాన్పు వయస్సు ఆలస్యం అయినవాళ్లలో ఈ బీపీ సమస్య ఎక్కువగా వస్తుంది. బీపీ పరీక్షలను చేయించుకున్న గర్భిణులు వైద్యుల సలహామేరకు ఉదయాన్నే మందులు వేసుకోవాలి. అదే విధంగా గర్భం దాల్చిన మహిళలు 7వ నెల నుంచి ఉప్పు, కారం, పచ్చళ్ల వినియోగాన్ని తగ్గించాలి. థైరాయిడ్ సమస్య ఉన్నవారు క్యాబేజీ, క్యాలీఫ్లవర్ లాంటి ఆకుకూరలను తీసుకోకూడదు. బీపీ సమస్యలు ఉన్నవారు ఎక్కువ ప్రొటీన్‌లతో కూడిన పాలు, గుడ్లు, పప్పులు, ఆకుకూరలు లాంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే గైనకాలజిస్ట్‌ను సంప్రదించి ఆస్పత్రిలో అడ్మిట్ కావాల్సి ఉంటుంది.



డాక్టర్ సుగుణ, ఎంబీబీఎస్, డీజీవో, ములుగు

- ములుగుటౌన్

నోరూరించే ఫిష్ కర్డ్‌ఫ్రై

స్పెషల్ డిష్



కావాల్సిన పదార్థాలు

ఒక కేజీ చేపలకు రెండు స్పూన్ ఆవాలు, జిలుకర, తగినన్ని కరివేపాకులు, ఉల్లిపాయలు, ఉల్లిఆకులు, మిరపకాయలు, అల్లంపేస్ట్, రెండు స్పూన్‌ల జిలుకర, మెంతులు, ధనియాల పొడి, ఒక కోడిగుడ్డు, ఒకగ్లాసు పెరుగు, మూడు నిమ్మకాయలు, పూదిన, కొత్తిమీర, ఉప్పు, రెండు స్పూన్‌ల కారం, మూడు కప్పుల నూనె, రెండు స్పూన్‌ల పసుపు , తగినంత ఉప్పు.

తయారు చేసే విధానం

ముందుగా చేపలను శుభ్రంగా కడిగి చిన్నచిన్న ముక్కలుగా చేసి వాటికి ఉప్పు, కారం, పసుపు, అల్లం పేస్టు, పెరుగు, నిమ్మరసం, ధనియాల పొడి, జిలకర, మెంతులపొడి, కోడిగుడ్డు కొట్టి పోసి అరగంట సేపు ఆరనివ్వాలి. తర్వాత మూకుడులో నూనె పోసి జిలుకర, ఆవాలు, కరివేపాకులు, ఉల్లిఆకులు వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. తర్వాత చేపముక్కలు వేసి వాటిని పది నిమిషాలు వేయించి తీయాలి. వాటిపై కొద్దిగా కారం, కొత్తిమీర, పూదీనా వేయాలి. దీంతో తయారైన ఫిష్ కర్డ్‌ఫ్రైని ఇష్టంగా తినవచ్చు. దీనిని వారం రోజుల పాటు నిల్వఉంచుకోవచ్చు.



మేరుగు మౌనిక, కొత్తపల్లి(బి)

- రేగొండ

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) మినీ డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీలో ఉపాధ్యాయుల నియమ, నిబంధనలతో పాటు ఉద్యోగులకు కావాల్సిన పూర్తి సమాచారం పొందుపర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సంజీవ, నాయకులు గుగులోతు చంద్రశేఖర్, దారా ముత్తయ్య, బోయినపల్లి మహేష్, చంద్రశేఖర్, వెంకట్, రాంజీ, రాజేందర్, మైసయ్య, భరత్, హరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.



మహబూబాబాద్ ఎమ్మార్సీలో టీఎస్‌యూటీఎఫ్ మినీ డైరీని ఆవిష్కరిస్తున్న ఏఎంవో వెంకటేశ్వర్లు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రూ.10 నాణేలపై అపోహ వద్దు

» ఆర్‌బిఐ జీఎం మేఘనాథ్ జోగి » హన్మకొండలో ఘనంగా కాయిన్ మేళా



కాయిన్ మేళాలో మాట్లాడుతున్న ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి

వరంగల్ అర్బన్ స్పోర్ట్స్, జనవరి 5 : పది రూపాయల నాణేలు చెల్లవన్న అపోహను కూరగాయల వ్యాపారులు, చిల్లరవర్తకులు, ఆటోడ్రైవర్లు విడనాడాలని ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ మేఘనాథ్ జోగి కోరారు. హన్మకొండలోని అశోక హోటల్ ఎదురుగా మునిసిపల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఆంధ్రా బ్యాంక్ ఏర్పాటు చేసిన కాయిన్ మేళా(నాణేల మేళా)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వు బ్యాంక్ మినహా ఇతరులెవరూ నాణేలు ముద్రించే అవకాశం లేనందున చెల్లవనే అపోహ సరికాదన్నారు. కాగితం నోట్లు చిరగడం, ముడతలు పడే అవకాశం ఉందని, కానీనాణేలు దీర్ఘకాలం ఉంటాయని తెలిపారు. అనంతరం మేఘనాథ్ జోషి మేళాకు హాజరైన వారికి రూ.10, రూ.5, రూ.2, రూ.1 నాణేలు పంపిణీ చేశారు.

ఈ కాయిన్ మేళాలో ఆంధ్రా బ్యాంక్ తెలంగాణ సర్కిల్ జనరల్ మేనేజర్ వి.వెంకటేశ్వర్‌రావు, వరంగల్ జోనల్ మేనేజర్ తపన్‌కుమార్ పండా, బ్యాంక్అధికారులు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ శిక్షణ సంస్థ హసన్‌పర్తిలో నిర్వహించిన బ్యాంకర్ల సదస్సులో మేఘనాథ్ జోగిపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రూపాయల నాణేలతో సహా అన్ని చిల్లర నాణేలను చెల్లించడం, స్వీకరించడంతో పాటు ప్రజల్లో అపోహను తొలగించి అవగాహన కలిగించే బాధ్యత బ్యాంకులదేనని అన్నారు. బ్యాంక్ మేనేజర్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ సమావేశానికి ఆంధ్రా బ్యాంక్ ఏజీఎం ఏవీవీఎస్ సూర్యనారాయణ, వరంగల్‌రూరల్ జిల్లా ఎల్‌డీఎం హరిప్రసాద్, మహబూబాబాద్ ఎల్‌డీఎం రాఘవేంద్ర, జనగామ ఎల్‌డీఎం శ్రీనివాసరావు, వరంగల్ అర్బన్ జిల్లా ఎల్‌డీఎం మంగపతి, భూపాలపల్లి ఎల్‌డీఎం శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్

» 24గంటల విద్యుత్‌తో చరిత్ర సృష్టించిన కేసీఆర్ » ఇటుకాలపల్లి పల్లె ప్రగతిలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



పల్లె ప్రగతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా), జనవరి 5 : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన 'పల్లెప్రగతి' కార్యక్రమంలో కడియం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఇటుకాలపల్లి సర్పంచ్ సున్నం కొమ్మాలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే కార్యక్రమాన్ని అమలు చేసి దేశంలోనే కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజలను భయాందోళనలకు గురిచేశారని తెలిపారు. నాలుగున్నర కోట్ల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కడియం శ్రీహరి తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచిపోతున్నదన్నారు. ప్రతిపక్షాలు చేసిన విమర్శలను తిప్పికొట్టి ఈ నెల 1 నుంచి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్‌ను అందించి సీఎం కేసీఆర్ చరిత్రను సృష్టించారన్నారు. రాష్ట్రంలోని 35 లక్షల మంది రైతులకు పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రతీ రైతుకు ఖరీఫ్‌లో రూ.4వేలు, రబీ సీజన్‌లో రూ.4వేల వంతున రెండు పంటలకు గాను ఒక్కో రైతుకు రూ.8వేల పెట్టుబడి సాయం అందించడానికి నిర్ణయం తీసుకోవడం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు.

గత ప్రభుత్వాల పాలనలో సరైన విధంగా కరెంటు సరఫరా లేక పంటలు ఎండిపోయి రోడ్లపై, కార్యాలయాల ఎదుట ధర్నాలు, రాస్తారోకోలు, సబ్ స్టేషన్‌ల ముట్టడి వంటి సంఘటనలు వెలుగు చూశాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటు సరఫరా మెరుగుపడి అలాంటి సంఘటనలు వెలుగు చూడలేదన్నారు. ఇటుకాలపల్లిలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20లక్షలను మంజూరు చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి కడియం ప్రకటించారు.

ఇటుకాలపల్లి పంచాయతీ పరిధిలోని ఇప్పలీతండాలో ఫ్లోరైడ్ శాతం అధికంగా వున్న నీటిని తాగి వికలాంగులుగా మారి, చిరుప్రాయంలోనే ముసలితనాన్ని అనుభవిస్తున్న విషయాన్ని పెద్ది కడియం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఇప్పలీతండాలో షెడ్డు నిర్మాణంతో పాటు వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపిస్తే తక్షణమే నిధులను అందజేస్తానన్నారు. ఇటుకాలపల్లి లో శిథిలావస్థకు చేరిన ఉన్నత పాఠశాలలో అదనపు తరగతిగదులు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులను కేటాయిస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, టీఆర్ఎస్ నేత నాగుర్ల వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, డాక్టర్ మదన్‌మోహన్, ఇటుకాలపల్లి సర్పంచ్ సున్నం కొమ్మాలు, ఎంపీటీసీ కట్ల సుధాకర్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మచ్చిక నర్సయ్యగౌడ్, గూళ్ల అశోక్‌కుమార్, దార్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మానుకోట జిల్లాలో మిషన్ భగీరథ పనుల పరిశీలన

వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, సీఎంవో సెక్రెటరీ స్మితాసబర్వాల్ రాక

మహబూబాబాద్ ఆంధ్రజ్యోతి, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం పనులను పరిశీలించి సమీక్షించేందుకు జిల్లాలోని మరిపెడ మండలం మాదిరిపురానికి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ స్మితాసబర్వాల్ వస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నెల 6న ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్ ద్వారా మరిపెడలోని గురుకులానికి చేరుకుని అక్కడి నుంచి మాదిరిపురానికి వచ్చి మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తారు. అనంతరం ఉదయం 11నుంచి 12.45గంటల వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో మిషన్ భగీరథ పనులపై సమీక్షిస్తారని చెప్పారు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి కోరారు.

కనీస వేతనాలివ్వకుంటే కేసులే

» జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ » వరంగల్ రైల్వేస్టేషన్‌లో పారిశుధ్య కాంట్రాక్టర్, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్లపై ఆగ్రహం



వరంగల్ రైల్వేస్టేషన్‌లో పారిశుధ్య కార్మికుల వేతనాలను సమీక్షిస్తున్న గోవర్ధన్

గిర్మాజిపేట (వరంగల్), జనవరి 5 : వరంగల్ రైల్వేస్టేషన్‌లో పనిచేస్తున్న ప్రైవేట్ పారిశుధ్య కార్మికులకు రైల్వేశాఖ నిర్దేశించిన కనీస వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ జాతీయ వేజ్‌బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ ప్రైవేట్ పారిశుధ్య కాంట్రాక్టర్, రైల్వే హెల్త్ ఇన్‌స్పెక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వేతనాలు ఇవ్వకపోతే రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కేసులు పెడతామంటూ హెచ్చరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో పనిచేస్తున్న ప్రైవేట్, కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల అమలు తీరును తెలుసుకునేందుకు వరంగల్ రైల్వేస్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. రైల్వేస్టేషన్‌లోని వీఐపీచాంబర్‌లో పారిశుధ్య కార్మికులతో సమావేశమై వేతనాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వేశాఖ నిర్దేశించినప్రకారం రోజుకు రూ.448 లతో నెలకు రూ.11,362 చెల్లిస్తున్నారా? అని అడుగగా రూ.5,110 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. వేతనాల రిజిస్టర్‌ను వెంటనే పరిశీలించి కాంట్రాక్టర్ తక్కువ వేతనాలు ఇస్తుంటే ఏమి చేస్తున్నావంటూ అక్కడే ఉన్న హెల్త్ ఇన్‌స్పెక్టర్ మీనాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ కలిసి కార్మికుల పొట్ట కొడుతున్నారంటూ, దీనిపై రైల్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఇద్దరిపై కేసులు పెడతామంటూ గోవర్ధన్ హెల్త్ ఇన్‌స్పెక్టర్‌ను హెచ్చరించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ అధికారి, వరంగల్ రైల్వేస్టేషన్ మేనేజర్ జి.వెంకటేశ్వర్లు, రైల్వే ప్రయాణికుల డీఆర్‌యూసీసీ సభ్యుడు చింతకుల సునీల్, బీజేపీ నాయకులు రఘునారెడ్డి, రామచంద్రారెడ్డి,శ్యాం, రవీందర్, శ్రీధర్, ప్రభాకర్, పద్మ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో లోబడ్జెట్ సినిమాలు తీస్తాం

నిర్మాత జలంధర్‌రెడ్డి, డైరెక్టర్ అన్వేష్



మాట్లాడుతున్న నిర్మాత, డైరెక్టర్

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా), జనవరి 5 : గ్రామీణ ప్రాంతంలో ఇద్దరి మధ్య సాగిన ప్రేమకథను ఆధారంగా చేసుకుని సినిమాను పూర్తి స్థాయిలో లోబడ్జెట్‌తో నిర్మిస్తున్నామని సినీ నిర్మాత జలంధర్‌రెడ్డి, డైరెక్టర్ అన్వేష్ తెలిపారు. సంగెం మండలకేంద్రంలోని సంగమేశ్వరాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రుద్ర ప్రొడక్షన్స్‌లో కాదల్(నా మనసులో నీవే) అనే చిత్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారంతో చిత్ర నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. లోబడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందజేస్తున్నందున సినిమాను గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణం చేయాలని తలంచామన్నారు. ఇందులో భాగంగా మండలంలోని ఎల్గూర్‌రంగంపేట, సంగెం తదితర ప్రాంతాల్లో సినిమాను నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ సినిమాలో ఇద్దరు యువకులు యువతి ప్రేమను పొందేందుకు గ్రామీణ ప్రాంతంలో జరుగుతున్న ఇతి వృత్తాంతమే ఈ సినిమా సాగుతుందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో పలువురు నటనా రంగంలో ఆరితేరిన వారున్నారని చెప్పారు. వారి ప్రతిభను వెలికితీయడమే తమ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ వరకు మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంటామని చెప్పారు. ఇందులో హీరోలుగా జలంధర్, విక్రమ్, రాజు, మహేష్‌లు, హీరోయిన్‌లుగా మనీష, అంకిత నటిస్తున్నారని, సహాయ నటులుగా నర్సమ్మ, సుమన్, భారత్‌ఖన్నా, జగదీశ్‌ఖన్నా, రంజిత్ లు నటిస్తారని పేర్కొన్నారు.

మూడో రోజు కొనసాగిన రైల్వే డీఆర్ఎం ట్రోఫీ

కాజీపేట(వరంగల్ అర్బన్ జిల్లా), జనవరి 5 : కాజీపేటలోని రైల్వే ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న డీఆర్ఎం ట్రోఫీ క్రీడలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. క్యారమ్ సింగిల్స్ 14 మ్యాచ్‌లలో ఏడుగురు ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. స్నూకర్స్ 20 మ్యాచ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి. ఇనిస్టిట్యూట్ కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల్లో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఇంద అనిల్, ఎస్‌కె.జానీ, సీసీఎస్ డైరెక్టర్ పాక వేదప్రకాశ్, డీవీఎస్ ప్రసాద్‌లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

జంతు గణనకు రంగం సిద్ధం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జంతుగణనను చేపట్టేందుకు అటవీ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 22 నుంచి జంతుగణనను ప్రారంభిస్తారు. 29 వరకు వారం పాటు ఈ గణన సాగుతుంది. ప్రతీ నాలుగేళ్లకోసారి దేశవ్యాప్తంగా చేపట్టే జంతుగణనలో భాగంగా ఉమ్మడి వరంగల్‌లోనూ నిర్వహించనున్నారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు సమాయత్తం అవుతున్నారు. జంతుగణనకు సిబ్బంది శిక్షణ ఇవ్వడం కూడా మొదలైంది. జంతుగణన సందర్భంగా ఉపయోగించే పరికరాలను సమకూర్చుకుంటున్నారు.





- ఈనెల 22 నుంచి ప్రారంభించనున్న అటవీశాఖ
- 29 వరకు వారం రోజుల పాటు సాగనున్న లెక్కింపు
- శిక్షణలో నిమగ్నమైన అటవీశాఖ సిబ్బంది
- ఆధునిక సాంకేతికతతో పక్కాలెక్క

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అడవి దున్నలు, చుక్కల జింకలు, ఎలుగు బంట్లు, హైనాలు, తోడేళ్ళు, నక్కలు, నెమళ్ళు, కొండ చిలువలు ఎక్కువగా ఉంటాయి. రాను రాను ఇప్పుడు వాటి సంఖ్య తగ్గుతూ వస్తోంది. అడవుల్లో ప్రస్తుతం ఏ తరహా వన్యప్రాణులు ఎన్ని ఉన్నాయి? గతంతో పోల్చితే వాటి సంఖ్య ఎంత తగ్గింది? వాటికి కారణాలు ఏమిటీ? అడవిలోని జంతుజాలాన్ని కాపాడేందుకు తీసుకోవలసిన చర్యలేమిటీ? అని నిర్ధారించేందుకు ప్రతీ నాలుగేళ్లకోసారి జంతుగణనను దేశవ్యాప్తంగా చేపడతారు.

తగ్గుతున్న వన్యప్రాణులు

అడవుల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. ఫలితంగా అడవే ఆవాసంగా జీవించే వన్యప్రాణుల సంఖ్య కూడా ఆందోళనకరమైన రీతిలో తగ్గిపోతోంది. అడవుల ఆక్రమణ, నరికివేత వల్ల వన్యప్రాణులకు తీవ్రమైన ముప్పు ఏర్పడుతోంది. దుప్పులు, నెమళ్ళు, కణుజులు, పిల్లులు, అడవి పందులు, అడవి గొర్రెలు, మణుబోతులు వేటగాళ్ళ ఉచ్చులకు బలవుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2009 సంత్సరానికి ముందు పెద్ద పులులు, చిరుత పులుల సంచారం ఉండేది. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాఖాల అభయాణ్యం, జయశంకర్ జిల్లా ఏటూరునాగారం, తాడ్వాయి తదితర అటవీ ప్రాంతాల్లో మూడు, నాలుగు చిరుతలు ఉండేవి. కానీ వాటి జాడ ఇప్పుడు లేదు. అవి జిల్లాల సరిహద్దులను దాటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళాయా లేక అంతరించి పోయాయా అన్నది తెలియరావడం లేదు. నాలుగేళ్లుగా జిల్లా అడవుల్లో పులుల ఉనికి అసలే లేకుండా పోయింది.

ప్రత్యేక పద్ధతి

సాధారణ మనుషుల జనాభా లెక్క తీయడం చాలా తేలిక. ఇంటింటికి వెళ్ళి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి విడివిడిగా లెక్కించడం ద్వారా జనాభా ఎంత ఉంది? గతంలో కన్నా ఎంత పెరిగింది? కచ్చితమైన గణాంకాలను తయారు చేయవచ్చు. కానీ జంతుగణన అలా సాధ్యం కాదు. దీనికి శాస్త్రీయమైన విధానం ఉంటుంది. ప్రత్యేకమైన పరికరాలు ఉంటాయి. పైగా అనువైన వాతావరణంలో గణనను చేపట్టాలి. జంతుగణనను దేశవ్యాప్తంగా జనవరిలోనే నిర్వహిస్తారు. జనవరి మాసం ఆకురాలే కాలం. అడవులు పలుచబడి పరిసరాలు స్పష్టంగా కనిపిస్తాయి. జంతుసంచారాన్ని సులభంగా గుర్తించవచ్చు. వాతావరణం చల్లగా ఉంటుంది. అడవిలో నీరు ఇప్పుడిప్పుడే ఇంకిపోతూ ఉంటుంది. అందుకే జంతుగణనకు అటవీ సిబ్బంది ఈ నెలను ఎంచుకుంటారు.

గణనకు ప్రత్యేక యాప్

జంతుగణన సందర్భంగా గుర్తించిన ప్రాణులకు సంబంధించిన సమాచారాన్ని ఎకలాజికల్ యాప్ ద్వారా సేకరించనున్నారు. ఉదయం 6గంటల కల్లా అటవీ ప్రాంతానికి వెళ్ళి రెండు గంటల పాటు ఆనవాళ్ళను సేకరిస్తారు. సెల్‌ఫోన్, ఇతర డిజిటల్ పరికరాల ద్వారా వాటి ఫొటోలను తీస్తారు. అక్కడి నుంచి యాప్ ద్వారా సంబంధిత ప్రాంతం, సమయాన్ని ఇంటర్నెట్‌లో నమోదు చేస్తారు. దీని వల్ల సిబ్బంది ఎటువంటి తప్పుడు నివేదికలు ఇవ్వకుండా పక్కా సమాచారం అందుతుంది. కంపార్టుమెంట్ల వారిగా సిబ్బంది ఆయా ప్రదేశాల్లో తీసిన ఫొటోలను ట్రాంజాక్విన్ లైన్ ద్వారా విశ్లేషించి జంతుగణనను నిర్వహిస్తారు. జంతుగణనలో సుమారు 80 మంది సిబ్బంది పాల్గొననున్నారు. పర్యావరణంపై ఆసక్తి కలిగిన ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ కెడెట్ల సహకారాన్ని కూడా వాడుకుంటారు.

వేరు వేరుగా..

జంతుగణన రెండు విధాలుగా చేపడతారు. అటవీ సిబ్బందిని కొన్ని బృందాలుగా చేస్తారు. ఒక్కో బృందంలో 6 నుంచి 8 మంది చొప్పున ఉంటారు. అటవీశాఖ రేంజ్ అధికారి ఈ బృందానికి నాయకత్వం వహిస్తాడు. కొన్ని బృందాలు మాంసాహార జంతువుల గణనను చేపట్టగా, మరికొన్ని బృందాలు శాకాహార జంతువులగణనను నిర్వహిస్తాయి. శాఖాహార జంతువుల గణనకు ఒక్కో బృందం రెండు కిలోమీటర్లను ఒక పాయింట్‌గా ఎన్నుకుంటుంది. దీని పరిధిలోని ప్రాంతంలో సంచరించే జంతువులను వాటి కాలుగిట్టల ముద్రలు, విసర్జిత మలము (గొత్తికలు), వాటి శరీరాల నుంచి జారి పడిన వెంట్రుకలు (బొచ్చు), ధ్వనులు (అరుపులు), వాసనను బట్టి గుర్తిస్తారు. ఈ గుర్తుల ఆధారంగా ఆ ప్రాంతంలో ఏ రకం జంతువులు ఎన్ని ఉండి ఉంటాయనేది విశ్లేషించి నిర్ధారణకు వస్తారు.

నూతన సాంకేతికతతో..:

గణన విషయంలో పాత పద్ధతులను పక్కన బెట్టి నూతన సాంకేతిక పద్ధతులను వినియోగించేందుకు అటవీశాఖ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. సాంకేతిక పద్ధతులను ఎలా ఉపయోగించాలో, గతంలో కన్నా ఈ సారి జంతువుల లెక్కలను పక్కాగా ఎలా సేకరించాలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. సాంకేతిక పెరిగిన దృష్ట్యా ఈ సారి జంతుగణన సమగ్రంగా ఉండనున్నది.

పులులకో పద్ధతి

ఇక చిరుత పులులు, పెద్ద పులులు, ఇతర మాంసాహార జంతువుల గణన విషయానికి వస్తే.. 400 మీటర్ల చొప్పున ట్రాన్స్‌లైన్ పాయింట్‌ను తీసుకొని ఆ ప్రాంతంలో తిరుగాడిన పులులు, చిరుత పులులు, పెద్ద పులులు, ఎలుగుబంట్లు, తదితర మాంసాహార జంతువుల అడుగులు, విసర్జితాలు తదితర గుర్తులను సేకరించి వాటి ఆధారంగా గణన నిర్వహిస్తారు. సాధారణంగా మాంసాహార జంతువులు అడవి మధ్యలోంచి కాకుండా ఎప్పటికీ నడిచే మామూలు దారుల గుండానే వెళతాయి. అటవీ శాఖ సిబ్బంది కూడా ఈ దారుల వెంటే ప్రయాణిస్తారు. మార్గమధ్యలో లభించే జంతువులకు సంబంధించిన ప్రతీ గుర్తును నిషితంగా గమనిస్తారు. చాలా జాగ్రత్తగా సేకరిస్తారు.

పులుల విషయంలో అయితే నీటి మడుగులు, బురదదారులను గమనిస్తూ వెళతారు. ఎక్కడైనా అడుగుల గుర్తులు కనిపిస్తే వాటిని సేకరిస్తారు. ఇందుకు ఓ శాస్త్రీయ విధానం ఉన్నది. ఏ పులి అడుగు మరో పులి అడుగుతో సమానంగా ఉండదు. పులి అడుగు కనబడగానే అది చెదిరిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. ఆ తర్వాత దానిని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో అచ్చు తీసి ఆరబెడతారు. ఈ అచ్చులోని అడుగును కొలుస్తారు. ఆని పరిమాణాన్ని బట్టి అది ఆడా, మగా, ఎత్తు, బరువు, వయసును లెక్కిస్తారు. ఇలా లభించిన అడుగులను బట్టే జంతువులను గణిస్తారు. ఇదంతా ఒక షాంపిల్ సర్వేగానే జరుగుతుంది. సేకరించిన డాటాను విశేషించి అడవిలో వాస్తవంగా ఏ జంతువులు ఎన్ని ఉన్నాయనే ఖచ్చితమైన నిర్ధారణకు వస్తారు.

అంతరిస్తున్న అడవి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14వేల హెక్టార్లలో అడవి ఉన్నది. ఇందులో 4వేల హెక్టార్లలో పోడు సాగవుతోంది. రెండు దశాబ్దాలకాలంలో 6 శాతం అడవి అంతరించిపోయింది. జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్‌తో పాటు వరంగల్ రూరల్ జిల్లాలో కొంత ప్రాంతంలో అడవి విస్తరించి ఉన్నది. 60 శాతం అడవి భూపాలపల్లి జిల్లా పరిధిలోనే ఉన్నది. వణ్యప్రాణులు కూడా ఇక్కడే ఎక్కువగా ఉన్నాయి. జంతుగణనను ప్రధానంగా ఇక్కడే కేంద్రీకరించనున్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత అటవీ శాఖ సిబ్బంది విభజన జరిగింది. ఈ దష్ట్యా జంతుగణన కూడా ఏ జిల్లాకే ఆ జిల్లాయే విడివిడిగా జరుగుతుంది.

బకాయిదారులకు బంపర్ ఆఫర్

- ఎస్‌బీఐ 'రుణ సమాధాన్' పథకంతో రుణ విముక్తి
- 25 నుంచి 50 శాతం పాత రుణం మాఫీ
- 31 వరకు చెల్లింపులకు తుది గడువు



రఘునాథపల్లిలోని ఎస్‌బీఐ బ్యాంకు వద్ద ఏర్పాటుచేసిన బ్యానర్

రఘునాథపల్లి రూరల్

బ్యాంకులో పేరుకపోయిన మొండి బకాయిల చెల్లింపులకు ఎస్‌బీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇందుకోసం రుణ సమాధాన్ పేరుతో వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టింది. గత ఐదేళ్లుగా సుమారు 2012-13 నుంచి ఇప్పటి వరకు ఏదేని ఎస్‌బీఐ శాఖలో రుణం తీసుకుని తిరిగి చెల్లించని వారికి శుభవార్త వెలువడింది. బ్యాంకుకు బకాయి పడిన మొత్తంలో సగం వరకు రుణ సమాధాన్ పేరుతో మాఫీ చేసే ప్రక్రియకు ఎస్‌బీఐ శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా చిరు వ్యాపారస్తులు, లాంగ్ టర్మ్ రుణాలు తీసుకున్న వారిని దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ఈ సువర్ణ అవకాశాన్ని కల్పిస్తోందని బ్యాంకు అధికారులు తెలిపారు. నగలు, భూములను కుదవపెట్టి తీసుకున్న దీర్ఘకాలిక రుణాలకు కూడా ఇది వర్తిస్తుందని అయితే ఇందుకు కొన్ని షరతులు విధించి 25 నుంచి 50 శాతం రుణాన్ని మాఫీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద రూ.ఒక లక్ష లోపు ఉన్న వ్యవసాయ రుణాలను మాత్రమే మాఫీ చేయగా అంతకు మించి ఉన్న పెద్ద రుణాలు అలాగే ఉండిపోయాయి. అంతేకాదు బంగారం, నగలు కుదవపెట్టి తీసుకున్న రుణాలు కూడా మాఫీ కాలేదు. ఇలాంటి బకాయిలను క్లియర్ చేసే ఉద్దేశంతో 'రుణ సమాధాన్' పథకం కింద ఏక కాలంలో (వన్‌టైం సెటిల్‌మెంట్) మాఫీ చేయనున్నారు. ఇలాంటి అవకాశం ఎప్పటికీ ఉండదని, ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బకాయిల నుంచి విముక్తి పొందాలన్నారు. ఇందుకోసం జనవరి 31వ తేదిని గడువుగా విధించారు. అయితే రుణగ్రస్తుల నుంచి స్పందన రాకపోతే ఇచ్చిన గడువు తేదీని ముందుగానే తీసేసే అవకాశం లేకపోలేదని, అందువల్ల మొండి బకాయిదారులు త్వరితగతిన మేల్కొవాలని వారు తెలిపారు. బకాయి దారులు వెంటనే సమీపంలోని బ్యాంకును ఆశ్రయించినట్లైతే పూర్తి వివరాలు అందజేస్తారని వారు పేర్కొన్నారు.

రుణగ్రస్తులకు సువర్ణ అవకాశం

పాత రుణాలను క్లియర్ చేసుకోవాలనుకునే వారు ముందుగా బ్యాంకును సంప్రదించి అంగీకార పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. అంగీకార పత్రం ఉద్దేశం ఏమిటంటే నెల రోజుల్లో రుణం చెల్లిస్తానని రాతపూర్వకంగా రాసి ఇవ్వడమే. అయితే అంగీకార పత్రం ఇచ్చే సమయంలో బకాయిపడిన రుణంలో 10 శాతం ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత నిబంధనలకు అనుగుణంగా వారి వారి రుణంలో 25 నుంచి 50 శాతం మాఫీ చేసి మిగతా రుణాన్ని క్లియర్ చేసి, పూర్తి లోన్ క్లియర్ అయినట్లుగా సర్టిఫికెట్ అందజేస్తారు. ఇలాంటి క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందిన వారు తిరిగి బ్యాంకులో కొత్తగా రుణం పొందే అవకాశం ఉంటుంది.

- కె.ప్రతిమ, ఎస్‌బీఐ మేనేజర్, ఖిలాషాపూర్ బ్రాంచి

మేడారం మహాజాతర సమీపిస్తోంది... మరో మూడు వారాల్లో ప్రారంభం కానుంది.. ఇప్పటికే ముందస్తుగా భక్తులు వేలాదిగా తరలివస్తూ తల్లుల సేవలో తరిస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా జాతర నిర్వహిస్తున్నామని చెబుతున్న మంత్రులు మాత్రం జాతర ఏర్పాట్లపై కన్నెత్తి చూడడం లేదు. కనీసం దేవాదాయ శాఖ మంత్రిగాని, గిరిజన శాఖ మంత్రిగాని ఇటువైపు రాకపోగా ఉమ్మడి జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న డిప్యూటీ సీఎం సైతం జాతర హడావిడి మొదలయ్యాక కనిపించిన దాఖలాలే లేవు. సమీక్షలన్నీ హైదరాబాద్‌కే పరిమితం చేశారు. జాతర ఏర్పాట్ల పర్యవేక్షణ మరిచిన మంత్రుల తీరుతో భక్తజనం ఇప్పటికే సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు.



డిసెంబర్ 23న హైదరాబాద్‌లో మేడారం జాతరపై సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం, మంత్రులు(ఫైల్)

- మహాజాతర ఏర్పాట్లు పర్యవేక్షించని మంత్రులు
- రూ.80.55కోట్లు కేటాయించిన ప్రభుత్వం
- పర్యవేక్షణ లేమితో నత్తనడకన పనులు
- జాతర నాటికి పూర్తికావడం అనుమానమే
- సమీక్షలు, సమావేశాలతో హైదరాబాద్‌కే పరిమితం
- జాడలేని దేవాదాయ శాఖ మంత్రి
- అనారోగ్యంతో రాజధానిలోనే మంత్రి చందూలాల్
- రాష్ట్రమంత్రులు రారు... కానీ ఉపరాష్ట్రపతికి ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భక్తజనం గుర్రు

మంత్రులు రారేమీ..?

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి

మహాజాతరకు మరో 23రోజుల గడువు ఉంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు జరిగే ఈ మహాజాతరకు కోటి ఇరవై లక్షల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అయితే ముందస్తుగా వస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల ఏర్పాట్లు లేవు. స్నానఘట్టాల వద్ద సౌకర్యాలు లేక మహిళలు దుస్తులు మార్చుకోలేని పరిస్థితి. ప్రభుత్వం జాతరను వైభవంగా నిర్వహించేందుకు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని రూ.80.55కోట్ల నిధులను కేటాయించింది. పనులు మొదలైనా వేగం లేకపోవడంతో జాతర నాటికి పనులన్నీ పూర్తికావడం అనుమానంగానే ఉంది.

జాతర ఏర్పాట్లు చూడరా..

మహాజాతరకు రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలిరానున్నారు. ఇప్పటికే మేడారం జాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది. తెలంగాణ కుంభమేళాగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరున్న మేడారం ఏర్పాట్లపై ఏ మంత్రి కూడా దృష్టి సారించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భూపాలపల్లి కొత్త జిల్లాగా ఏర్పడడంతో అనుభవం లేని అధికారుల వల్ల పనులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. పైగా రాష్ట్ర మంత్రులెవరూ పనులు పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులన్నీ అసంపూర్తిగానే మిగిలిపోతున్నాయి. ఉమ్మడి వరంగల్‌జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రతీ జాతర సందర్భంలోనూ మేడారంలోనే రెండుమూడు పర్యాయాలు అభివృద్ధిపై సమీక్షలు పెట్టి అటు అధికారులను, ఇటు కాంట్రాక్టర్లపై పనుల్లో వేగం పెంచాలని ఒత్తిడి తెచ్చేవారు. ఈసారి ఆయన జాతర వైపు కన్నెత్తి చూడడం లేదు.

ఎప్పుడోనాలుగు నెలల క్రితం సెప్టెంబర్ నెలలో జాతరకు నిధులు మంజూరు కాక ముందే ఓ పర్యాయం అలా వచ్చి ఇలా వెళ్లారు. నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాక ఒక్కసారి కూడా డిప్యూటీ సీఎం జాతర వైపు చూడకపోవడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. తన నియోజకవర్గంలోనే మేడారం జాతర నిర్వహిస్తున్నా గిరిజన శాఖ మంత్రి చందులాల్ సైతం జాతర వైపు చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. సొంత నియోజకవర్గంలో సొంత శాఖ నిర్వహిస్తున్న జాతరపై మంత్రి సమీక్షించకపోవడం ఏమిటనీ ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఐదారు నెలలుగా మంత్రి చందూలాల్ అనారోగ్యంతో హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. దీంతో స్థానిక మంత్రి పర్యవేక్షణ కూడా లేకపోవడం జాతర ఏర్పాట్లలో నిర్లక్ష్యం పాతుకుపోతోంది. అలాగే దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సైతం అడుగు పెట్టలేదు. గతంలో జాతరకు నెలరోజుల ముందే మేడారంను కాలినడకతో తిరిగి పర్యవేక్షించిన ఇంద్రకరణ్‌రెడ్డి ఈసారి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరో 23 రోజుల్లో జాతర జరగనున్న నేపథ్యంలో జాతర వైపు రాకపోవడం.. పనులు పర్యవేక్షించకపోవడంతో భక్తజనం నుంచి విమర్శలు తలెత్తుతున్నాయి.

మేడారాన్ని జాతీయ పండుగగా నిర్వహించాలని ఢిల్లీ వెళ్లిన మంత్రి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కేంద్ర అధికారులతో పాటు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును ఆహ్వానించారు. ఢిల్లీ వెళ్లేందుకు వీలైన మంత్రులకు మేడారం వచ్చేందుకు వీలు దొరకడం లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి కడియంతో పాటు దేవాదాయ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో మేడారంలో సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులు పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

హైదరాబాద్‌కే సమీక్షలు పరిమితమా..?

మేడారం మహాజాతరకు ఏడాది ముందు నుంచే జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో సమావేశాలు ప్రారంభమయ్యాయి. జేసీ అమయ్‌కుమార్ నేతృత్వంలో అధికారుల బృందం శబరిమల వెళ్లి వచ్చి అక్కడి తరహాలో మేడారాన్ని అభివృద్ధి చేస్తామని ప్రణాళిక రూపొందించారు. ఆ తరువాత నెలనెలా సమీక్షలు జరిగాయి. అయితే ఈ సమీక్షలు కలెక్టర్‌తోపాటు స్థానిక అధికారులకే పరిమితమయ్యాయి. సెప్టెంబర్ 15న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి జాతరపై మేడారం ఐటీడీఏ అతిథిగృహంలో సమీక్షించారు. అప్పటి వరకు ప్రభుత్వం జాతర అభివృద్ధికి నిధులు కేటాయించలేదు. కడియం సమక్షంలోనే ప్రతిపాదనలు మాత్రం ప్రభుత్వానికి పంపించారు. కడియం సమీక్ష కూడా నామమాత్రంగానే సాగింది. ఇక మేడారంలో ఇప్పటి వరకు ఏ మంత్రి కూడా అభివృద్ధి పనులపై, జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించలేదు.

జూన్ 27న హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ నేతృత్వంలో గిరిజన మంత్రి చందూలాల్‌తో కలిసి మేడారంపై సమీక్షించారు. అక్టోబర్‌లోనూ మేడారంపై మంత్రి చందూలాల్ జిల్లా అధికారులతో సమీక్షించారు. అలాగే నవంబర్‌లో డిప్యూటీ సీఎం కడియం నేతృత్వంలో మంత్రి చందూలాల్‌తోపాటు వివిధ శాఖల అధికారులతో హైదరాబాద్‌లోనే సమీక్ష జరిగింది. తాజాగా డిసెంబర్‌లో మేడారంలో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరితోపాటు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి చందూలాల్ సమక్షంలో మేడారం అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామని ముందుగా ప్రకటించారు. ఏమైందో గానీ ఆ సమీక్ష వాయిదా పడింది. తరువాత అదే సమావేశాన్ని డిసెంబర్ 23న హైదరాబాద్‌లో ఈ ముగ్గురు మంత్రుల సమక్షంలోనే నిర్వహించారు.

తల్లులకు తనవితీరా మొక్కులు



ఎత్తు బంగారంతో దర్శనం కోసం వస్తున్న భక్తులు



జంపన్నవాగు సమీపంలో వెలసిన దుకాణాలు

మేడారం, జనవరి 5 : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మలను శుక్రవారం భక్తులు భారీగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి గద్దెలకు చేరుకున్నారు. ఈసందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీర, సారె తదితరాలు సమర్పించుకుని తమను చల్లంగా చూడాలని వేడుకున్నారు. అనంతరం గద్దెల పరిసరాల్లో వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా విందు భోజనాలు ఆరగించారు. కాగా, వనదేవతలను టీఆర్ఎస్ ఐదు జిల్లాల యువజన నాయకుడు ఇండ్ల నాగేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

మేడారంలో భక్తుల ముందస్తు సందడి



సమ్మక్కతల్లికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

బీటీరోడ్డు పనులు షురూ..

పర్యవేక్షించని అధికారులు



రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

మేడారం, జనవరి 5 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు ప్రభుత్వం రూ.80.55కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం ఆర్‌అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రూ.2కోట్లతో పస్రా నుంచి భూపాలపల్లికి, నార్లాపూర్ నుంచి తాడ్వాయి వరకు చేపట్టాల్సిన బీటీరోడ్డు పనులను మేడారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి జంపన్నవాగు వరకు చేపట్టారు. కాగా, పనుల వద్ద సంబంధిత అధికారులు ఎవరూ లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించడంలేదని, దీంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

SSC CGL TIER-II *MODEL PAPER*

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (1-20): The first and the last parts of the sentence are numbered 1 & 6. The rest of the sentence is split into four parts and named R Q, R, and S. These four parts are not given in their proper order. Read the sentence and find out which of the four combinations is correct. Then find the correct answer and indicate it in the Answer Sheet.

1. Today, the earth has many satellites besides the moon.
P. But the pull of the earth keeps them from doing so.
Q. The artificial satellites do not fall because they are going too fast to do so.
R. They are the artificial satellites made by man and very much smaller than the moon.
S. As they speed along, they tend to go straight off into space.
6. As a result, they travel in an orbit round the earth,
(A) QPSR (B) PRQS (C) SPQR (D) RQSP

2. 1. Love is one of the earliest of human passions.
P. It is also one of the sweetest.
Q. Love should be directed towards a worthy object.
R. But, like all strong passions it may, if not well regulated and controlled, lead us into misery.
S. Or it will prove in the end a source of bitterness.
6. Love, moreover, looks forward to reciprocation,
(A) RQPS (B) PRQS (C) PQSR (D) QRPS

3. 1. A rocket, burns a fuel that makes a great deal of gas at the back of the rocket.
P. Ordinary fuel will burn only in air, because it needs the oxygen in the air.
Q. A rocket can, therefore, travel outside the atmosphere in space where there is no air.
R. This gas pushes against the rocket and sends it forward.
S. However, rocket fuels have their oxygen in them and so they burn without air.
6. In fact, it will travel faster in space than in the air because the friction of the air is not there to slow it down.
(A) QSRP (B) RPSQ (C) SQRP (D) PRQS

4. 1. Some of the other patrons are even more of a problem than the theatre itself.
P.They make noises and create disturbances at their seats.
Q. Some act as if they were at home in their own living room watching the TV set.
R. People are often messy, so that you're constantly aware of all the food they're eating.
S. Many people in the theatre often show themselves to be inconsiderate.
6. People are also always moving around near you,creat ing a disturbance and interrupting your enjoyment of the movie.
(A) SPQR (B) PSRP (C) QRSP (D) RSQP

5. 1. A friend's rudeness is much more damaging than a stranger's.
P. You feel hurt instead of angry.
Q. You feel that you're being taken for granted
R. When a friend says sharply. "I don't have time to talk to you now."
S. When a friend shows up late for lunch or a shopping trip, with no good reason.
6. Friends, after all, are supposed to make up for the thoughtless cruel ties of strangers.
(A) RPSQ (B) PRSQ (C) SPQR (D) QSPR

6. 1. Even though
P. the movie 'Avatar'
Q. at the Box Office
R. is doing wonders
S. some depict the movie as
6. being racist.
(A) SRPQ (B) PRQS (C) QSPR (D) RSPQ

7. 1. The dollar has been
P. and markets
Q. weak for months
R. have been fretting
S. over a host of
6. potential economic worries.
(A) PQRS (B) SRPQ (C) QRPS (D) QPRS

8. 1. Miffed over the issue
P. of not being given
Q. Chetan Bhagat continues
R. to spew anger
S. credit for the film '3 Idiots'
6. through his blog.
(A) RSPQ (B) PSQR (C) SPQR (D) SRPQ

9. 1. The developer of
P. leading real estate
Q. one of the
R. is Emma properties
S. the Burj Dubai project
6. developers in Dubai.
(A) PQSR (B) QSRP (C) SRQP (D) PSRQ

10. 1. The agencies shall submit the bid documents
P. their technical bid
Q. along with definite
R. documentary proof of
S. eligibility criteria in
6. as clearly mentioned.
(A) QRSP (B) QPRS (C) SRPQ (D) PQSR

11. 1. The Indian hockey players
P. have refused
Q. the training camp
R. to attend
S. and have gone
6. on an indefinite strike.
(A) QPSR (B) SRPQ (C) PQRS (D) PRQS

12. 1. Though things are
P. slowly fading away
Q. looking a little brighter
R. and recession is
S. the job market still remains
6. a little volatile.
(A) SRPQ (B) QRPS (C) SPQR (D) PQSR

13. 1. Inherited $ 3000 but it was not sufficient to start a zoo.
P. I discovered that most dealers would cram twenty creatures into a cage.
Q. So I decided to become an animal collector for zoos.
R. If they survived, they increased the price of the survivors.
S. But it proved to be a short lived career.
6. My cages were spacious and the animals well looked after: so I lost all my money.
(A) SQPR (B) QPSR (C) QSPR (D) PQSR

14. 1. It was not the sort of prize one could carry home at short notice.
P. However, they could make an exception in my case.
Q. He pointed at a notice that winners had to remove their prizes immediately.
R. They agreed to keep the engine at the grounds for a few days.
S. So I asked the showman if he could help me to transport it.
6. Then I would have to make my own arrangements to take it out.
(A) RSQP (B) SQPR (C) PRSQ (D) QSRP

15. 1. One day at school, Newton was kicked by a bigger boy from a higher class.
P. He also decided to beat him at lessons, and this made him study harder.
Q. So he turned on the bigger boy and gave him a good beating.
R. The kicking made Newton very angry.
S. After that he improved in his studies.
6. Perhaps the big boy who kicked Newton did a service to the world.
(A) QRSP (B) SPRQ (C) RSPQ (D) RQPS

16. 1. Newton's head was so full of ideas that he was often quite lost in his thoughts.
P. For a long time his guests waited for him to return.
Q. Soon the wine, the dinner and the guests were all forgotten.
R. Once, when he was entertaining some guests, he went out of the room to fetch some wine.
S. On his way to the wine cellar he passed his work table.
6. They searched and found him hard at work in his study.
(A) SQRP (B) RSQP (C) QPSR (D) PSRQ

17. 1. Socrates
P. never to make
Q. a great Greek Philosopher
R. and had resolved
S. tried hard to control himself
6. a show of his temper.
(A) SRPQ (B) QSRP (C) QSPR (D) PQRS

18. 1. Most editors
P. set aside pages or columns
Q. of magazines and newspapers
R. on events of the day
S. for letters of comment
6. or on articles in the publication.
(A) PQRS (B) QPSR (C) QPRS (D) RPQS

19. 1. Life was
P. had a way of leaving
Q. interests that Ross
R. the work for his examinations
S. so full of other
6. to the last minute.
(A) PRQS (B) SQPR (C) RQSP (D) SRQP

20. 1. My aunt and mother
P. to buy sweet-sour candies
Q. just to get
R. give us money
S. rid of us
6. in the afternoon.
(A) PQRS (B) RPQS (C) QRPS (D) SRPQ

Directions (21-40): Find out which part of a sentence has an error and blacken the oval (⬬) corresponding to the appropriate letter (A, B, C). If a sentence is free from error, blacken the oval corresponding to (D) in the Answer Sheet.

21. Not only most of the popular tele-serials in India are illogical (A) / in their story line (B) / but also crude in their presentation. (C) / No error (D).
22. I am trying to convince my brother (A) / for the last two days to come (B) / and live with me till father's anger cools down. (C) / No error (D).
23. It is a pity that a son (A) / born from very good parents (B) / should live a life of misery and deprivation of the worst order. (C) / No error (D).
24. I would have asked my friend (A) / to leave my house at once(B) / if my father would not have been at home and awake. (C) / No error (D).
25. My friends Rishi and Sohan (A) / are very industrious and sincere (B) / but I like the latter most. (C) / No error (D).
26. At night, a galaxy of stars are seen in the sky (A) / but in the light of the sun (B) / we are unable to see them. (C) / No error (D).
27. Nothing but books were set on fire in the building (A)/and other things (B) / remained intact. (C)/No error (D).
28. Cannot you see that the gentry (A) / is objecting to loud music ? (B) / You cannot play loud music here. (C) / No error (D).
29. Sir, your responsibilities includes (A) / working with the editors on all aspects (B) / of the editorial process. (C) / No error (D).
30. Please never insist to go out alone (A) / or I will have to (B) /lock you in the room. (C) /No error (D).
31. Reformatory measures adopted by the government (A)/ indicate that 1991 marked (B) / the end of an era. (C) / No error (D).
32. While grouping the words (A) / care have been taken to include the role (B) /that grammar plays in a language. (C) / No error (D).
33. Between the years 2000 from 2003 (A) /I worked as (B)/ the centre head of a small institute. (C)/No error (D).
34. She dare not to go out in a dark night, (A) / because she is a very (B) / timid kind of creature. (C)/No error (D).
35. Distrust seems to be a factor (A) / borne out of (B) / prevailing circumstances. (C) / No error (D).
36. America is neither in favour of arms race (A) / or in favour of (B) / simple nuclear disarmament. (C) / No error (D)
37. Naturalisation is the (A) / process by which (B) / a immigrant becomes a citizen of his new country. (C) / No error (D).
38. A high fat diet not only increases the risks (A) / of heart ailments (B) / however also that of other disorders. (C) / No error (D).
39. When two vowel sounds occurs in direct succession, (A) / the transition between them (B) / is often difficult to make.(C) / No error (D).
40. The perquisites was paid to (A) / avoid the impasse altogether, (B) /and to facilitate smooth functioning of the organization. (C) / No error(D).

KEY		11. D	17. B	23. B	29. A	35. B
1. D	6. B	12. B	18. B	24. C	30. A	36. B
2. B	7. D	13. C	19. B	25. C	31. B	37. C
3. B	8. B	14. B	20. B	26. A	32. B	38. C
4. C	9. C	15. D	21. A	27. A	33. A	39. A
5. A	10. A	16. B	22. A	28. *	34. A	40. A

(*): 'are' in place of 'is' as genttry is plural noun. Change 'cannot' into 'can't'

పై ప్రశ్నపత్రాన్ని 'సంధ్యాల అకాడమీ' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి పేజీలో)

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.



అడ్మిషన్స్

అర్హత: సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించి వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

భూ లెక్క తేలింది..

జిల్లాలో సర్వే నెంబర్లు లేని 2 లక్షల ఎకరాల భూమి

మొదటిదశ భూ ప్రక్షాళణతో వెలుగులోకి

5,81,661.30 ఎకరాల భూమికి క్లియరెన్స్

రెండోదశ సర్వే సంక్రాంతి తర్వాతే

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 5 : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన మొదటి దశ జిల్లాలో పూర్తయింది. జిల్లాలోని కొత్తగూడ, గంగారం మండలాల మధ్య ఎలాంటి సర్వే నెంబర్లు లేకుండా 2లక్షల ఎకరాల భూములున్నట్లు ఈ భూ ప్రక్షాళన సర్వేలో తేలింది. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో అత్యధికంగా అటవీ భూమి ఉన్నట్లు వెల్లడైంది. భూ ప్రక్షాళన సర్వేలో డిసెంబర్ 30వ తేదీ వరకు మొదటి దశ పూర్తి చేశారు.ఇప్పటి వరకు జిల్లాలో 5,81,661.30 ఎకరాలకు అధికారులు ఈ సర్వేలో క్లియరెన్స్ ఇచ్చారు. ఇంకా 84, 554.34 ఎకరాలకు రెవెన్యూ అధికారులు క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది.

భూ ప్రక్షాళన ఇలా..

జిల్లాలో సెప్టెంబర్ 15వ తేదీ నుంచి భూప్రక్షాళన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. 90రోజుల పాటు 33 బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించి క్షేత్రస్థాయిలో రైతులకు 1బీ ఫారంలు పంపిణీ చేసి అనంతరం పరిశీలించి భూ లెక్కలను తేల్చారు. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని కూడ సవరించి గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులపై అంటించారు. ఒక్కో గ్రామంలో 10 రోజులకు పైగా ఈ భూ సర్వేను నిర్వహించి ప్రభుత్వం విధించిన గడువు లోగానే భూ ప్రక్షాళనను పూర్తి చేశారు. ప్రతివారం బదిలీపై వెళ్లిన పూర్వ జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, జాయింట్ కలెక్టర్ కె.దామోదర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రాంబాబు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు భాస్కర్‌రావు, కృష్ణవేణి పర్యవేక్షించారు.

ఆసక్తికరంగా వెల్లడైన..

జిల్లాలో 8,66,195.28 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమి ఉండగా 6,66,216.24 ఎకరాల భూములను భూ సర్వేలో క్షేత్రస్థాయిలో పరిశీలించి 5,81,661.30 ఎకరాలకు క్లియరెన్స్ ఇచ్చారు. 84,554.34 ఎకరాలకు క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో సర్వే నెంబర్లు ఎల్ఆర్‌యూపీ ప్రకారం 2,81,104 సర్వే నెంబర్ భూములను పరిశీలించగా అందులో 2,32,444 సర్వే నెంబర్లు పూర్తిగా క్లియరెన్స్ ఉన్నట్లు తెల్చారు. ఇంకా జిల్లాలో 48,660 సర్వే నెంబర్లను పూర్తి చేయాల్సి ఉంది. సర్వే ప్రారంభమైన తర్వాత జిల్లాలో 1,84,765 ఖాతాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు తేల్చారు. అందులో 1,69,892 ఖాతాలకు క్లియరెన్స్ ఇచ్చారు. ఇంకా 14,873 ఖాతాలు క్లియరెన్స్ చేయాల్సి ఉంది.

జిల్లాలో వ్యవసాయభూమి...

జిల్లాలో వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమి 3,74,519.19 ఎకరాలు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఈ సర్వేలో తేల్చారు. అందులో వ్యవసాయానికి అనుకూలంగా లేని భూములు 26,168.19 ఎకరాలు ఉండగా ప్రభుత్వ ఆస్తుల కింద ఉన్న భూమి 26,131.05, ప్రభుత్వ భూములు లావణీ పట్టేదారులు, వారి వారసుల కింద ఉన్న భూములు 38,279.23 ఎకరాలు ఉండగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు 14,897.35 ఎకరాలు ఉన్నట్లు తేల్చారు. అటవీభూమి 97,989.26 ఎకరాలు ఉండగా దేవాదాయ శాఖ భూములు 3507.01, వక్ఫ్‌ల్యాండ్స్ 168.22 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం వెరసి జిల్లాలో 581661.30 ఎకరాలకు క్లియరెన్స్ ఇచ్చారు.

వివాదంలో ఉన్న భూములు..

మహబూబాబాద్ జిల్లాలో ఈ భూప్రక్షాళన జరిగిన సమయంలో సివిల్ కోర్టులో ఉన్న భూములు 1839.08 ఎకరాలు ఉండగా రెవెన్యూ కోర్టు కేసుల్లో ఉన్న భూములు 944.19 ఎకరాలు, అటవీ, రెవెన్యూశాఖల మధ్య బౌండరీ తగదాల మధ్య ఉన్న భూమి 12,644.33 ఎకరాలు ఉన్నట్లుగా గుర్తించారు. పీవోటీ, అసైన్డ్‌ల్యాండ్, విత్ థర్డ్‌పార్టీ వివాదంలో ఉన్న భూములు 13,568.35 ఎకరాలు ఉండగా, శివయ్ జమేదర్‌లో ప్రభుత్వ భూమి 2737.12 ఎకరాలు, సాదాబైనామాలో ఉన్న భూమి 24,181.12 ఎకరాలు, ఎల్టీఆర్‌లో ఉన్న కేసుల భూములు 7652.36, కుటుంబతగదాలు, గెట్టు పంచాయితీ, సర్వే నెంబర్ల పంచాయితీ, హద్దుల పంచాయితీల్లో ఉన్న భూములు 4614.04 ఎకరాలు, ఇతర కేసుల్లో ఉన్న భూములు 16,371.35 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం వెరసి 84,554.34 ఎకరాల్లో వివాదాస్పదంగా ఉన్నాయి.

అసలే సర్వే నెంబర్లు లేని భూమి..

ఈ భూ ప్రక్షాళన చేయడంతో అసలే సర్వే నెంబర్లు లేని భూములు, అటవీశాఖ భూముల వివరాలు వెలుగుచూసాయి. కొత్తగూడ, గంగారం మండలాల్లో ఇప్పటి వరకు కొన్నేళ్ల నుంచి 1,99,979.04 ఎకరాలు అసలే సర్వే నెంబర్లు లేకుండ ఉన్న విషయాన్ని రెవెన్యూ అధికారులు వెలుగులోకి తెచ్చారు. కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామం గత 50 ఏళ్ల క్రితం ఏర్పడింది. అయితే ఈ గ్రామంలో 185 ఎకరాల 11 గుంటలకు పట్టాలుండగా 15.883 ఎకరాల 03 గుంటల్లో పూర్తి అటవీశాఖ భూమి ఉన్నట్లు తేలింది.

మొదటి దఫా భూసర్వే పూర్తి

కె.దామోదర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి భూ రికార్డుల ప్రక్షాళన డిసెంబర్ 30వ తేదీ వరకు విజయవంతంగా పూర్తి చేశాం. జిల్లాలోని 16 మండలాల్లో 33 బృందాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో రికార్డుల ప్రక్షాళన పూర్తి చేశాం. ఆన్‌లైన్‌లో ఎంట్రీలు పూర్తవుతున్నాయి. జిల్లాలో 66,6216.24 ఎకరాలు పరిశీలించి అందులో ఇప్పటి వరకు 5,81,661.30 ఎకరాలకు క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలో సర్వే నెంబర్లు లేని భూమి 1,99,979.04 ఎకరాలు ఉండగా రెండో దఫాలో అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు కలిసి జాయింట్ సర్వేను నిర్వహించి ఆ భూముల వివరాలు తేల్చనున్నాం. రెండోదఫా మిగిలిపోయిన భూముల వివరాలను ప్రభుత్వ ఆదేశానుసారం సంక్రాంతి పండుగ తర్వాత సర్వే నిర్వహించనున్నాం.


విద్యాశాఖలో జూటా క్లెయిమ్..!

⏭ విచారణ నివేదికలో బట్టబయలు ⏭ తాజాగా రికవరీ రూ.లక్ష పైనే ట ⏭ టీచర్లపై చర్యలకు సిఫార్సు కలకలం?

మహబూబాబాద్-ఆంధ్రజ్యోతి, జనవరి 5 : జిల్లా వ్యాప్తంగా విద్యా వ్యవస్థ గాడిన పడేయాల్సిన మండల విద్యాశాఖ అధికారులు అందరికి అందరూ... ఇంచార్జీలే...! వీరే ఫుల్ చార్జీలు కూడ..!! దీంతో గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కొన్ని అంశాల్లో సర్కార్‌ను బురిడి కొట్టిస్తున్నారు. తాజాగా గూడూరు మండలంలో ఒక మహిళా ఉద్యోగి హిస్ట్రెక్టమీ శస్త్రచికిత్స అయినట్టు బీఏఎంఎస్ ఆయుర్వేద వైద్యుడి ధృవీకరణ పత్రం ద్వారా 45 రోజుల వేతనం క్లెయిమ్ వ్యవహారంలో ఎంఈవో వివాదస్పదమయ్యారు. దీనిపై స్వయంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఫిర్యాదుతో డొంక కదలింది. విచారణ అధికారుల నియామకం, ఆపై నివేదిక సమర్పించడం అన్ని వరుసగా జరిగిపోయాయి. అయినా అధికారిపై చర్య విషయంలో ఉన్నతాధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారని విమర్శలోస్తున్నాయి. అంతేకాదు ఎంఈవోకు రీజనల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) అధికారి అండగా ఉంటూ ఆ కిందిస్థాయి టీచర్లపై చర్యకు సిఫార్సు చేస్తున్నారన్న సమాచారం ఉపాధ్యాయవర్గాల్లో కలకలం రేపుతోంది.

ఏం జరిగిందంటే...

గూడూరు మండలం భూపతిపేట సహా ఉపాధ్యాయురాలికి సంబంధించి హిస్ట్రెక్టమీ శస్త్రచికిత్స అయినట్టు నకిలీ వైద్యపత్రం సమర్పించి 45 రోజుల వేతనం క్లెయిమ్ చేశారని ఎంఈవో భిక్షపతిపై యూటీఎఫ్ మానుకోట జిల్లాశాఖ గతేడాది అక్టోబర్ 24న డీఈవోకు ఫిర్యాదు చేసింది. దీనికి తోడు ఉపాధ్యాయురాలికి ఎలాంటి అర్హత గల సెలవులు లేకున్నప్పటికీ వేతన బిల్లులు మంజూరు చేసినట్టు మరో ఆరోపణ కూడ యూటీఎఫ్ సంధించింది. దీనిపై స్పందించిన డీఈవో సత్యప్రియ ఈ అంశంపై జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) ఎ.వెంకటేశ్వర్లు మానుకోట ఎంఈవో పీజే.వివేకానందలను విచారణ అధికారులుగా నియమించారు. ఆపై సదరు ఇరువురు డిసెంబర్ 8న గూడూరులో పర్యటించారు. ఎంఈవో, ఉపాధ్యాయురాలు, ప్రధానోపాధ్యాయుల్ని విచారించారు. అందులో పలు అంశాలు సక్రమంగా లేవని గుర్తించారు. పూర్తి నివేదిక 17న డీఈవోకు అందజేశారు. ఇప్పటికీ ఈ విచారణ నివేదికపై చర్యలు తీసుకోలేదని యూటీఎఫ్ ఆరోపిస్తోంది.



ఆర్వోఆర్ ద్వారా ఉద్యోగ సంఘం సంపాదించిన గూడూరు ఎంఈవోపై విచారణ నివేదికలో 45 రోజుల లీవ్ క్లెయిమ్‌పై ఒక బీఎంఎస్ డాక్టర్ సర్టిపై అనర్హతగా పేర్కొన్నారు ఇలా..

ఆర్వోఆర్ ద్వారా...

విచారణ నివేదికకు యూటీఎఫ్ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడంతో గూడూరు మండల ఎంఈవో, సహ ఉపాధ్యాయురాలు క్లెయిమ్ విషయంలో అక్రమాలు జరిగాయన్న అంశం బట్టబయలైంది. అయినప్పటికీ ఎంఈవోపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ఆరోపించిన ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు వరంగల్ అర్జేడీని కలిశారు. ఐనప్పటికీ ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదని సమాచారం. ఆతర్వాత క్రమంలో సహ ఉపాధ్యాయురాలితో పాటు ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి ఆర్జేడీ ఫోన్ చేసినట్లు తెలిసింది. కాగా ముందుగా మీరు ఎంఈవోపై చర్య తీసుకుంటే ఆపై టీచర్లపై చర్య తీసుకుంటానని డీఈవో చెప్పినట్టు తెలుస్తోంది. ఏమైనా క్లెయిమ్ విషయంలో ఎంఈవోను వదిలేసి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలనే యోచన సిఫార్సు ఉపాధ్యాయ వర్గాల్లో కలకలం రేపుతోంది.

రికవరీ ఇలా చేశారు...

గూడూరు మండలంలో జరిగిన సహోపాధ్యాయురాలి క్లెయిమ్ ఇతరత్రా ఆరోపణలకు సంబంధించి విచారణ ప్రారంభం నుంచే అక్కడ రికవరీ ఆరంభమైంది. తమపై శాఖపరమైన చర్యలు లేకుండా ముందు జాగ్రత్త కాబోలు మొదట ఆ సహోపాధ్యాయురాలి నుంచి రూ.28వేలు రికవరీ చేసినట్లు చలాన్ చూపినట్టు తెలుస్తోంది. తాజాగా ఒక అంశానికి సంబంధించి రూ.61 వేలు మరో అంశానికి సంబంధించి రూ.30 వేలకు పైగానే ఆ సహ ఉపాధ్యాయురాలి నుంచి రికవరీ చేసినట్లు తెలుస్తోంది. ఎంఈవోను ఈ వివాదం నుంచి తప్పించేందుకే విచారణ నివేదిక తర్వాత చర్యలు తీసుకునే విషయంలో జాప్యం చేస్తున్నట్లు విమర్శలోస్తున్నాయి.

చర్యలు తీసుకోకుంటే ఉద్యమాలు..

ఎస్.మల్లారెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు



గూడూరు మండలం ఎంపీయూపీఎస్ భూపతిపేట ఉపాధ్యాయురాలుకు సంబంధించిన వివాదంలో విచారణ నివేదిక అందినప్పటికి ఆర్జేడీ చర్యలు తీసుకోవడం లేదు. ఎంఈవోపై చర్యలు లేకుంటే సంఘం ద్వారా ఉద్యమాలు చేయకతప్పదు. ప్రభుత్వ నిధులను ఇలా అక్రమంగా క్లెయిమ్ చేయించడాన్ని ప్రోత్సహించడం సరైంది కాదు. తప్పు చేయడమే కాదు ప్రోత్సహించడం కూడ తప్పే.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

⏭ ప్రతీ మండలంలో ర్యాలీలు నిర్వహించాలి ⏭ డీఆర్వో డాక్టర్ రాంబాబు



మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో రాంబాబు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి5 : జిల్లాలో జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) డాక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డీఆర్వో మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించే ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఏఈ, ఆర్వోడబ్ల్యూ, బీఎల్వోతో సమావేశం నిర్వహించాలని, కొత్తఓటర్లు, వెటరన్‌ఓటర్లు, 1జనవరి2000లో జన్మించిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఫారం6,7,8,8ఏ లు పంపిణీ చేయాలన్నారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని, జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు ప్రతిజ్ఞ చేయించాలన్నారు. మండల స్థాయిలో వ్యాసరచన, వకృత్వ పోటీలు, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియం వరకు జూనియర్ విభాగం, డిగ్రీ ఆపైవారికి సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన మొదటి ముగ్గురికి ఈ నెల 17లోగా నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించాలని, ఈ నెల 18న నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలకు 21న జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపించాలని సూచించారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారికి బహుమతులను అందించే విధంగా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాడు ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలకు మహబూబాబాద్ ఆర్డీవో భాస్కర్‌రావును ఇంచార్జీగా నియమించామన్నారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఈ నెల 25న త్రికె రన్ నిర్వహించాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఓటరు ప్రాధాన్యత వివరించే శకటం, గణతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో ప్రదర్శించాలని తెలిపారు. అన్ని కార్యక్రమాల ఫోటోలు, విడియోక్లిప్‌లు తీయించి కలెక్టర్ కార్యాలయంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సత్యప్రియ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మహబూబాబాద్

'జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలి'

గూడూరు రూరల్, జనవరి5: గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని గూడూరు మండలం అయోధ్యాపురం గ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కుడికాల గోపాల్, కార్యదర్శి మొహినొద్దీన్, గౌరవ అధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు సత్యనారాయణ, లక్ష్మయ్య, లాలు, భద్రయ్య, వెంకటచారి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలను తెలుసుకోవడానికే

తండా బాట

ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 5 : గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి తండాబాట పట్టానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ అన్నారు. మహబూబాబాద్ మండలం వీఎస్.లక్ష్మీపురం శివారు హజారియా తండాలో శుక్రవారం తండాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తండాలో తిరుగుతూ గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కార్యదర్శి చిట్టోజు రవీంద్రాచారి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ తేళ్ల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పద్మం ఉపేంద్రమ్మ, ఎంపీటీసీ సురుగు కళమ్మ, రెడ్యా, సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమానభావంతో జీవించాలి

దేవనాథజీయర్ స్వామి



నెల్లికుదురులో మాట్లాడుతున్న దేవనాథ జీయర్‌స్వామి

నెల్లికుదురు, జనవరి 4: ప్రజలంతా సమతావాదం, సమానభావంతో జీవించాలని దేవనాద జియర్‌స్వామి అభిలశించారు. శ్రీరామనుజా సహస్రాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ వికాస తరంగిణి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఆలేరు, చిన్నము ప్పారం, రావిరాల, మునిగలవీడు, నెల్లికుదురు, శ్రీరామగిరి, కాచికల్ గ్రామాలలో పర్యటించారు. శ్రీరామగిరి గ్రామంలో దేవనాథ జీయర్‌స్వామికి గ్రామస్థులు చిరుత భజన, కోళాటంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులంతా సమానులే అన్నారు. ప్రతీ ఒక్కరు అసమానతులు తొలగించుకొని నిత్య నూతనంగా జీవించాలన్నారు. వృత్తులను బట్టి కులాలు ఏర్పడ్డాయన్నారు. కులమతాలను పక్కనబెట్టి, రాగ ద్వేషం లేకుండా ప్రశాంతంగా జీవించాలన్నారు. హైదరాబాద్ శంషాబాద్‌లో 216 అడుగుల శ్రీరామానుజ పంచలోహ విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలకు తరలి రావాలన్నారు. కార్యక్రమంలో వికాసతరంగిణి సభ్యులు రాయిలీ ఏకాంబర్, ఆదూరి కళాధర్‌రాజు, వెన్నాకుల శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

జీపీ తాత్కాలిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కుమారస్వామి

గూడూరు, జనవరి 5: గ్రామ పంచాయతీల్లో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు మైదం కుమారస్వామి కోరారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 35వేల మంది తాత్కాలిక పద్దతులలో కారోబార్, బిల్ కలెక్టర్, ఎలక్ట్రిషియన్, ఆపరేటర్, సిఫాయిలుగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. వీరందరికీ హెల్త్‌కార్డులు, ఫీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారిని కార్యదర్శులుగా నియమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపాల్, ఎస్కే మోహి నొద్దీన్, లక్ష్మయ్య, సత్యనారాయణ, నన్నేసాబ్, ఈర్య, లాలు, వెంకటాచారి, బ్రహ్మ య్య తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న అతిథులు

పెనుగొండలో ముగిసిన క్రికెట్ పోటీలు

కేసముద్రం, జనవరి 5 : కేసముద్రం మండలం పెనుగొండలో ఆ గ్రామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన మహబూబాబాద్ టీజీ బాయ్స్ టీంకు రూ.21వేల నగదు, ట్రోఫీని గాయత్రి గ్రానైట్స్ తరపున వద్దిరాజు దేవేంద్ర అందజేశారు. ద్వితీయ స్థానం పొందిన అయ్యప్ప వారియర్స్ టీంకు రూ.12వేల నగదు, షీల్డులను అతిథులు అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ, చిలువేరు సమ్మయ్యగౌడ్, బుర్ర గోవర్ధన్, యాదగిరి, యూత్ అధ్యక్షుడు మాధవపెద్ది పుల్లారెడ్డి, తాళ్లపల్లి వెంకన్న, కంకల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్దే టీ మాస్ లక్ష్యం'

గూడూరు, జనవరి 5: పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చి గ్రామాలను అభివృద్ధి చేయడమే టీ మాస్ లక్ష్యమని టీ మాస్ జిల్లా కమిటీ సభ్యుడు ఆంగోత్ వెంకన్ననాయక్ అన్నారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యున్నతిని విస్మరించి కొన్ని వర్గాల అభివృద్ధికే పాటుపడుతుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ప్రజల ఆంకాక్షలు నెరవేరడం లేదన్నారు. అనంతరం చిన్నఎల్లాపూర్ గ్రామ టీ మాస్ చైర్మన్‌గా నల్లగొండ ప్రభాకర్, కన్వీనర్‌గా ఆకుల యాకస్వామి, అయోద్యాపురం గ్రామ చైర్మన్‌గా పడిగె వీరన్న, కన్వీనర్‌గా రాజశేఖర్, భూపతిపేట గ్రామ చైర్మన్‌గా షఫీ, కన్వీనర్‌గా రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శాంతికుమార్, వాంకుడోత్ భరత్‌నాయక్, వాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక



మధుకర్, సుభాష్, సాయిచరణ్

కేసముద్రం, జనవరి 5 : గోదావరిఖనిలో ఈనెల 6 నుంచి 8 వరకు జరి గే తెలంగాణ స్టేట్ యూత్ వేయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు కేస ముద్రానికి చెందిన జి.మధుకర్, ఆర్.సుభాష్, కె.సాయిచరణ్ ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మండలోజు సుధాకర్ తెలిపారు. గత నెల 29న డోర్నకల్ భారత్‌వీర్ వ్యాయామశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియోషన్‌అధ్యక్షుడిగా మంగీలాల్



గూడూరు, జనవరి 5: తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ అసోసియోషన్ మండల అధ్యక్షుడిగా బానోత్ మంగిలాల్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వీరన్న తెలిపారు. ఉపాధ్యక్షుడిగా గుగులోత్ శ్రీనివాస్, దారావత్ బన్సీలాల్, గుగులోత్ కాంతిబాయ్, ప్రధాన కార్యదర్శిగా బోడ వీరన్ననాయక్, కార్యదర్శులుగా దారావత్ జుంకిలాల్, చంద్రశేఖర్, శారద, కోశాధికారిగా చందర్‌నాయక్, గౌరవ అధ్యక్షుడిగా హన్మనాయక్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. సురేందర్‌నాయక్, హట్యానాయక్, బి.జాన్‌నాయక్ పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల అరెస్టు

గూడూరు, జనవరి 5: గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం గిర్నితండా, కాల్వగట్టుతండా, బడితండా, బ్రహ్మంగారి తండాలో శుక్రవారం దాడులు నిర్వహించి బానోత్ హస్లీ నుంచి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ ఎల్.వెంకటేశ్వర్లు తెలిపారు. గిర్నితండాకు చెందిన బానోత్ లాలు పరారీలో ఉండగా శుక్రవారం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై భిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.

సీతానాగారంలో పింఛన్ల స్వాహాపై విచారణ

గూడూరు, జనవరి 5: గూడూరు మండలం సీతానాగారం గ్రామంలో పింఛన్ స్వాహాపై గురువారం, శుక్రవారాల్లో ఎంపీడీవో బి.సురేందర్‌నాయక్, ఈవోపీఆర్డీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీలో పింఛన్ల రిజిస్టర్లను పరిశీలించిన వారి ఆవాస ప్రాంతాల వారిగా వివరాలు అందించాలని కార్యదర్శి కొమ్మాలును ఆదేశించారు. బీపీఎంతోపాటు గత కార్యదర్శుల పాత్రపై విచారణ కొనసాగుతుందని, రెండు రోజుల్లో విచారణ పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు.

ఇనుగుర్తిని మండలంగా ప్రకటించాలి

కేసముద్రం, జనవరి 5 : ఇనుగుర్తిని మండలంగా ప్రకటించాలని టీమాస్ జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. ఆ గ్రామంలో శుక్రవారం టీమాస్ ముఖ్య నాయకుల సమావేశం చిన్నాల కట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ మండలంగా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలున్న ఇనుగుర్తిని వెంటనే మండలంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, గుజ్జునూరి బొందయ్య, మార్తినేని పాపారావు, యాకూబ్‌రెడ్డి, చాగంటి కిషన్, కావటి నర్సయ్య, బండారు వెంకన్న, ఆవుల వెంకన్న, చిన్నాల వెంకన్న, సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలుక్కోయలపాడు సేవాలాల్ సేన అధ్యక్షుడిగా వీరన్న

డోర్నకల్, జనవరి 5: డోర్నకల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామ సేవాలాల్ సేన గ్రామ అధ్యక్షుడిగా గుగులోతు వీరన్న నాయక్‌ను ఎన్నుకన్నట్లు మండల సేవాలాల్ సేన అధ్యక్షుడు తేజావత్ లక్ష్మానాయక్ శుక్రవారం ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా గుగులోతు ఉపేందర్‌నాయక్, ప్రచార కార్యదర్శి ధారావత్ రాంబాబు, కోశాధికారిగా జాటోతు శ్రీనునాయక్, గౌరవ సభ్యులుగా భుక్యరాందాస్‌నాయక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేనకోసం, గిరిజనుల అభివృద్ధికోసం పాటు పడతానన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినదుకు మండల అధ్యక్షుడు తేజావత్ లక్ష్మానాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ ఐఎంఏ హాల్‌లో క్యాలెండర్‌ను ఆవిస్కరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ శ్రీరాం



డోర్నకల్‌లో టీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

మహబూబాబాద్ క్రైం, జనవరి5: మహబూబాబాద్ ఐఎంఏ హాల్‌లో తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్1 (టీఆర్ఎస్కే అనుబంధం) క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కంబాలపల్లి పీహెచ్‌సీ వైద్యులు మల్లం రాజేష్, డీఎంఅండ్‌హెచ్‌వో సీసీ పి.గోవర్ధన్, తెలంగాణ వైద్యవిధాన పరిషత్ జాయింట్ సెక్రెటరీ బైరపాక శ్రీనివాస్, తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్1 యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, కార్యదర్శి నవీన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లలిత, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేవ, కోశాధికారి గోపికృష్ణ, జిల్లా మహిలా విభాగం కార్యదర్శి నీలా, జాయింట్ సెక్రెటరీ జోహార్, ఈసీ మెంబర్స్ రాములమ్మ, స్నేహలత, నహిమున్నీసా, సీతా, అనసూర్య, కామేశ్వరి, పార్వతి, కవిత, శ్రీనివాస రావు, స్టేట్ కమిటీ బ్లడ్‌బ్యాంక్ జాయింట్ సెక్రెటరీ కిరణ్ పాల్గొన్నారు.

డోర్నకల్‌లో...

డోర్నకల్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని డోర్నకల్ ఎంఈవో ఐలయ్య కోరారు. స్థానిక జీపీఎస్ పాఠశాలలో టీఎస్‌పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను, డైరీని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల సతీష్‌రెడ్డి, వెంపటి సీతారాములు, ప్రభుదాస్, చాగర్లముడి శ్రీధర్, వినోద్, భద్రి, రోజ్లిన్, శ్రీనివాస్, బందిగ శ్రీను, సురేందర్ రెడ్డి, స్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి'

తొర్రూరు, జనవరి 5: ఐటీఐ పూర్తి చేసిన వారికి పట్టణ కేంద్రంలోని సమత ఐటీఐ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో నోటిఫికేషన్లు జారీ అవుతున్న సందర్భంగా తొర్రూరుతో పాటు సమీపంలోని యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని కోరారు.

క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

ఫోటోగ్రఫీ అసోసియేషన్ క్రికెట్ పోటీల ప్రారంభంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జనవరి 5 : క్రీడలు ఆహ్లాదం కలిగించడమే కాకుండ దేహదారుఢ్యానికి ఎంతో తోడ్పడతాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడలో ఇండేన్ గ్యాస్ గోదాం ఎదుట మరిపెడ ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో 9 జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 16 టీములు క్రమశిక్షణతో ఆడాలన్నారు. అనంతరం క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీనివాస్, జడ్పీటీసీ బాల్నె మాణిక్యం, సర్పంచ్ పానుగోతు రాంలాల్, మండల కో ఆప్షన్ సభ్యుడు యమ్డీ ఆయూబ్‌పాషా, నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, వల్లూరి కృష్ణారెడ్డి, వుప్పల వెంకటేశ్వర్లు, గుగులోతు వెంకన్న, ప్రాథమిక వైద్యాధికారి గుగులోతు రవి, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె లింగమూర్తి, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పక్రుద్దీన్, మండల అధ్యక్షుడు భద్రునాయక్, లింగన్న, అభి, గంధం నర్సయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడలో టీఆర్ఎస్వీ నియోజకవర్గ విద్యార్థి చైతన్య సదస్సు నిర్వహించారు. స్థానిక కార్గిల్ అమరవీరుల స్థూపం వద్ద నుంచి భార్గవ పంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్‌కు అనుబంధంగా టీఆర్ఎస్వీ 2002లో ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ భావజలాన్ని ప్రతీ వి ద్యార్థిలో నిలువెల్లా నింపి, మహోద్యమ నిర్మా ణం చేపట్టిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు భవిష్యత్ బాగుండాలనే ఉద్దేశ్యంతో అనేక గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాలోతు కవిత, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామసహాయం రంగారెడ్డి, రామసహాయం సత్యనారాయణరెడ్డి, గంట్ల మహిపాల్‌రెడ్డి, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్, ప్రధాన కార్యదర్శి రడం సురేష్, భాస్కర్, జిల్లా కో ఆర్డినేటర్లు గుగులోతు రవికుమార్, కొమ్మినేని సతీష్, నియోజకవర్గ ఇన్‌చార్జి బండి దీపక్, బోడపట్ల అశోక్, చుక్క మురళి, పంజా నరేష్ పాల్గొన్నారు.

'గుడుంబా రహిత సమాజం అందరి బాధ్యత'

నర్సింహులపేట, జనవరి 5: గుడుంబా రహిత సమాజం ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ యాకూబ్ జానీ అన్నారు. మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన చిర్ర మల్లమ్మను శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ యాకూబ్‌జానీ ఎదుట ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా బాధితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లచ్చునాయక్, జూనియర్ అసిస్టెంట్ నరేష్, పీసీ షబ్బీర్ పాల్గొన్నారు.

'పీహెచ్‌సీలో నాణ్యమైన వైద్యం'

దంతాలపల్లి, జనవరి5: ప్రాథమిక కేంద్రంలో రోగుల కోసం ప్రభుత్వం నాణ్యమైన వైద్యంను అందుబాటులోకి తెచ్చిందని వైద్యాధికారి అక్షయ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 సబ్‌సెంటర్లలో ఏఎన్ఎంలు, ఆశాలు గర్భిణీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి : సీఐ



చీకటాయపాలెంలో మొక్కలు నాటుతున్న సీఐ చేరాలు

తొర్రూరు, జనవరి 5: విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని తొర్రూరు సీఐ వి. చేరాలు కోరారు. శుక్రవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో సమత డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశలో గ్రామాల్లో పర్యటించి ప్రజలను మూఢనమ్మకాలను విశ్వసించకుండా చైతన్యవంతం చేయడంతో పాటు గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో సమాజ సేవలో భాగస్వాములు కావడం ద్వారా సామాజిక స్పృహ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిదిరాల శ్రీదేవి, కళాశాల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ వి. వెంకన్న, డైరెక్టర్లు డాక్టర్ కె. రాజేందర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, రామింరెడ్డి, ఎంపీటీసీ కిష్టయ్య, హెచ్ఎం రహెమాన్, తండా హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి'


గుండంరాజుపల్లిలో క్రీడలు ప్రారంభిస్తున్న కమలాకర్

చిన్నగూడూరు,జనవరి 5: గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడల్లో జాతీయస్థాయిల్లో రాణించి స్వగ్రామాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో జిల్లాస్థాయి టెన్నీస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,నిజామబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో పల్లెల్లో యువకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి సంస్కృతి సంప్రాదాయల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వంశీ,సృజన్,శ్రీకాంత్,గౌతమ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి నోట్ బుక్కుల అందజేత

దంతాలపల్లి, జనవరి5: మండలంలోని పెద్దముప్పారం అమ్మ ఒడి అనాథశరణాయానికి శుక్రవారం దంతాలపల్లి లయన్స్ క్లబ్ సభ్యుడు బండిరాము నోట్‌బుక్కులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథశరణాయంలోని విద్యార్థులకు తన వంతు ఆర్థికసాయంతో పాటు బియ్యం, తదితర నిత్యవసర సరుకులను అందిస్తానన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నగేష్, రఘు, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల గేట్ ధర్నా

తొర్రూరు, జనవరి 5: తొర్రూరు ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ టీఎంయూ డిపో సలహాదారుడు ఎస్.మల్లికార్జున్ మాట్లాడుతూ ఆర్టీసీకి రూట్లను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కల్పించాలని కోరారు. ప్రైవేట్ ఆపరేటర్లకు, ఆర్టీసీకి పోలిక ఉండవద్దన్నారు. ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తించాలని కోరారు. అద్దె బస్సులస్థానంలో నూతన బస్సులను సమకూర్చాలన్నారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు బి.కె.స్వామి, గంధసిరి వెంకన్న, నాయకులు ఎస్.వెంకన్న, వెంకటేశ్వర్లు, కేవీ రెడ్డి, శ్రీనివాస్, రమణ, కె.ఎస్.రావు, వీరబాబు, జేసుదాసు, సదానందం, లింగయ్య, మహమూద్, ధనుజయ, రత్నాకర్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్ఎస్ బలోపేతానికి ముందుకు సాగాలి'

తొర్రూరు, జనవరి 5: టీఆర్ఎస్ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు సాగాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు కోరారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట, నాంచారి మడూరు గ్రామాల్లో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా కొనసాగిస్తున్న ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నె సోమయ్య, ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, నాయకులు కాకిరాల హరిప్రసాద్, ధరావత్ రాజేష్‌నాయక్, దేవేందర్‌రావు, సోమ్లా నాయక్, బందు శ్రీనివాస్,జి. మల్లమ్మ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు

దంతాలపల్లి, జవనరి5: ఈనెల 13 నుంచి 15వరకు మండలంలోని బొడ్లాడ ప్రాథమికోన్నత పాఠశాలలో సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకోని జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు అశోక్ తెలిపారు. కార్యక్రమంలో నాటికలు, మిమిక్రీ, వంటి పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈపోటీల్లో గెలుపొందిన విజేతలకు బహూమతులను ప్రదానం చేస్తామన్నారు. ఆసక్తి గల వారు కమిటీ సభ్యులను సంప్రదించాలన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన మానిటరింగ్ బృందం

పెద్దవంగర, జనవరి 5: పాఠశాల పనితీరుపై, నిర్వహణపై మండల మానిటరింగ్ సభ్యులు ఎస్ రవీందర్ రెడ్డి, యాకాంతం శుక్రవారం పాఠశాలను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్, కస్తూర్బా విద్యాలయాన్ని, ఆర్సి తండా ప్రాథమిక పాఠశాల, కిష్టు తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు, రికార్డులు, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంచి ఫలితాలు సాధించేలా చూడాలన్నారు.

సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి

• బీసీ సంఘం నాయకుడు డొనికెన రామన్న

దంతాలపల్లి, జనవరి5: బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వం వెంటనే విడదల చేయాలని బీసీ సంఘం నాయకుడు డొనికెన రామన్న డిమాండ్ చేశారు. 2015-16, 17 సంవత్సరానికి సంబంధించిన సబ్సిడీ నిధులు రాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు వెంకన్న, రమేష్, శ్రీను, వెంటకయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన మెకానిక్ సంఘం

తొర్రూరు, జనవరి 5: మెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లో టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోం మంత్రి, కార్మికశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మెకానిక్ అసోసియేషన్ జిల్లా ఇన్‌చార్జి మాడ్గుల నట్వర్ మాట్లాడుతూ మెకానిక్‌లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. షోరూంలో పని చేసే మెకానిక్‌లకు కనీస వేతనాలు పెంచాలని కోరారు. ప్రమాద బీమా కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి. బాబు, ఎండీ జాఫర్, ఎస్. రాజు, సందీప్, రవి తదితరులు పాల్గొన్నారు.


రవాణశాఖమంత్రి మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న టువీలర్ మెకానిక్ సంఘం నాయకులు

విద్యారంగానికి పెద్దపీట: టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కవిత

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 5 : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మాలోతు కవిత అన్నారు. మహబూబాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పొన్నాల యుగంధర్, నాయకులు సుధాకర్, రమకృష్ణ, వెంకన్న, మధు, పాషా, యాకన్న, నరేష్, షరీన్, ఆసీఫ్, రాజేందర్, దక్షనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రవాణా చట్ట బిల్లును విరమించుకోవాలి

టీఎంయూ డిపో అధ్యక్షులు మల్లయ్య



ఆర్టీసీ డిపో ఎదుట గేట్ ధర్నా చేస్తున్న తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 5 : కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే కేంద్ర రవాణా చట్ట బిల్లును విరమించుకోవాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ మహబూబాబాద్ ఆర్టీసీ డిపో యూనియన్ అధ్యక్షుడు కె. మల్లయ్య డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం బిల్లును విరమించుకోవాలనే డిమాండ్‌తో మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే రవాణా చట్టం బిల్లుతో ఆర్టీసీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని ఆరోపించారు. ఆర్టీసీ బస్సుల్లో పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాలవారు మాత్రమే బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఈ బిల్లును ప్రవేశపెట్టటం ద్వారా చార్జీలు పెంచాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రభుత్వం సామాన్య ప్రజల రవాణా సౌకర్యార్థం బిల్లును విరమించుకోవాలన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటంలో ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్యా, బి.ఆర్. రెడ్డి, మూర్తి, చారి, పూల్‌సింగ్, శ్రీనివాస్, రమాదేవి, ఉమాదేవి, అశోక్‌కుమార్, రమేష్, షబ్బీర్, సుధాకర్, ఫయాజ్, ఆనంద్‌కుమార్, తాజుద్దీన్, రవీందర్, ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ మృతిపై నల్లబ్యాడ్జీలతో నిరసన

కేసముద్రం, జనవరి 5 : కామారెడ్డి జిల్లాలో వీఆర్ఏను ఇసుక మాఫియా ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేయడాన్ని నిరసిస్తూ కేసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వీఆర్ఏలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చయ్య, బెజ్జ భరత్, సంపత్, నర్సయ్య, శ్రీకాంత్, ఆశ, రాధిక, మంగీలాల్, రాము, అనీల్, ప్రశాంత్, యుగేందర్, వీరస్వామి, ప్రభాకర్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములను పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

నెల్లికుదురు, జనవరి 5: దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయడానికి మండలంలోని శ్రీరామగిరి రైతులు విక్రయిస్తున్న భూములను ఎస్సీకార్పొరేషన్ ఈడీ బాలరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది మంది రైతులు 20 ఎకరాల భూమి విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, రిటైర్డు తహసీల్దార్ ఖరీం, మార్కెట్ వైస్ చైర్మన్ యాలాద్రి, రైతులు ప్రభాకర్, కుమార్, సుభాష్, మహేష్ పాల్గొన్నారు.

అధ్యాపక వృత్తి పవిత్రమైనది: డీఐఈవో షేక్ అహ్మద్

గూడూరు, జనవరి 5: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే అధ్యాపక వృత్తి పవిత్రమైనదని డీఐఈవో షేక్ అహ్మద్ అన్నారు. గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల వీరయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు బాపురావు, మల్హార్‌రావు, ఆడమ్, భిక్షపతి, మాధవి, వీరేందర్, స్వామి పాల్గొన్నారు.

'గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలి'

గూడూరు రూరల్, జనవరి 5 : గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించాలని మహబూబాబాద్ సబ్ జైల్ సూపరిండెంట్ శ్రీనివాస్ అన్నారు. గూడూరు మండలం గాజులగట్టు, గుండెంగ, మదనాపురం, నాయకపల్లి, అయోధ్యపురం గ్రామాల్లో శుక్రవారం సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఐక్యంగా ఉండాలన్నారు. ఐక్యత లేకపోతే సమస్యను పరిష్కరించుకోలేమని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన కోసం సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెంగ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, సిటిజన్ ఫోరం కోర్డినేటర్ శాంతన్ రాజ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిక సుమన్, కృష్ణ, మాలు, ఉపేందర్, సురేష్, రాజు, హరిష్, దిలీప్, ఈశ్వర్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రహరీ కూల్చిన వారిపై కేసు నమోదు చేయాలి'

డోర్నకల్, జనవరి 5: డోర్నకల్‌లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీని కూల్చివేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసి వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ డీఆర్వోకు పీడీ వైవీ.గణేశ్‌కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.వెంటనే ప్రహరీ నిర్మాణం చేపట్టకపోతే దళిత సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాలడగు నాగేశ్వరరావు, చింతల గట్టయ్య, చింతల వెంకటేశ్వర్లు, ఉప్పరి రవికిరణ్ పాల్గొన్నారు.

'మాయమాటలతో మోసం చేస్తున్న సీఎం'

డోర్నకల్, జనవరి 5: కల్లబొల్లి మాటలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని టీమాస్ స్టీరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు శెట్టి వెంకన్న ఆరోపించారు. డోర్నకల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామంలో శుక్రవారం టీమాస్ గ్రామసభ జరిగింది. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో బానోతు మాన్య, లక్ష్మణాచారి, బోయిన సైదులు, తల్ల వెంకన్న, కె.రాజయ్య, జోగి రవి, ఉప్పలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

సేవాలాల్ సేన పట్టణ అధ్యక్షుడిగా సుభాష్ నాయక్



మహబూబాబాద్ టౌన్, జనవరి5: సేవాలాల్ సేన మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడిగా బాబునాయక్ తండాకు చెందిన బానోతు సుభాష్ నియామకమయ్యారు. మహబూబాబాద్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దారావత్ వెంకన్న నాయక్ ఈ మేరకు ప్రకటించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న నాయక్ మాట్లాడుతూ లంబాడీల సమస్యలపై కొనసాగుతున్న ఉద్యమాల్లో సుభాష్‌నాయక్ చురుకుగా పాల్గొంటున్నారని గుర్తించి పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు దారావత్ మోతిలాల్, గుగులోతు రవి, నందులాల్, దామ్, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నెల్లికుదురు జనవరి 5: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో టీఎస్ యూటీఎస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులు జి సరోజన, కీర్తనరెడ్డి, కె.స్వాతి, షహనజ్‌బేగం, ఎన్.మాలతీ, శ్రావణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గుగులోత్ రాము, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, ఎర్ర వెంకన్న, లావుడ్య రవీందర్, హెచ్ నరేందర్, దర్గా హుస్సేన్, లింగమూర్తి, జంపయ్య, రవి, కళ్యాన్, ప్రతాప్, జైతు రాము, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సంక్రాంతి ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 5: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శిఖరఖానగడ్డ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సూర్య థియేటర్ సమీపంలో ఈ నెల 7న సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ శుక్రవారం తెలిపారు. పాల్గొన్న వారిలో విజేతలను ప్రకటించి ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. ముగ్గులకు ఉపయోగించే రంగులను వెంట తెచ్చుకోవాలన్నారు. ఇతర వివరాలకు సెల్: 9010004586, 955053724లను సంప్రదించాలన్నారు.

పట్టణంలో విస్తృతంగా బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

మహబూబాబాద్ క్రైం, జనవరి 5 : మహబూబాబాద్ పట్టణంలో విస్తృతంగా బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టినట్లు టౌన్ ఎస్సై కమలాకర్ శుక్రవారం రాత్రి తెలిపారు. ఎస్సై కమలాకర్ కథనం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆదేశాలతో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాంబ్‌స్క్వాడ్ తనిఖీలను చేపటినట్లు ఎస్సై తెలిపారు. పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ఫారెస్టు సెంటర్, నెహ్రూసెంటర్‌లతో పాటు ప్రధాన కూడళ్లలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మహబూబాబాద్ క్రైం, జనవరి 5 : మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సీఐ ఎంఎల్ఎం లింగయ్య తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పర్వతగిరి గ్రామంలో కొంతమంది పేకాట ఆడుతున్నారనే సమాచారంతో రూరల్ పోలీసులు ఆ గ్రామంలో దాడులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో పేకాట ఆగుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుట్కాలను తరలిస్తున్న వ్యక్తిపై కేసు

మహబూబాబాద్ క్రైం, జనవరి 5 : స్లెండర్ ద్విచక్రవాహనంపై గుట్కాలను తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై జితేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మహబూబా బాద్ పట్టణం నుంచి కంబాలపల్లికి గుట్కాలను తరలిస్తున్న పొలెపంగు నర్సయ్యను అదుపులోకి తీసుకుని అతనిపై కేసు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పోలీస్ అధికారులతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ క్రైం, జనవరి 5: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పోలీస్ అధికారులతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ మహేందర్‌రెడ్డి జిల్లాల్లో నూతనంగా నిర్మించ తలపెట్టిన జిల్లా పోలీస్‌కార్యాలయాల నిర్మాణాలకు కావాల్సిన బడ్జెట్, పోలీసులు అనుసరించాల్సిన కార్యాచరణ, లా అండ్ ఆర్డర్‌పై చర్చించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి, అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజ్, డీసీఆర్బీ సీఐ తిరుపతి, పీసీఆర్ సీఐ క్రనివాస్, ఎంటీవో పూర్ణచందర్, ఏవో గుల్జార్‌ఖాన్, బి సూపరింటెండెంట్, జయకర్, ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్నేరు వాగుపై చెక్‌డ్యాంను నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 5: మహబూబాబాద్ మండలం రెడ్యాలలోని మున్నేరు వాగుపై చెక్‌డ్యాం నిర్మిస్తే ఈ ప్రాంత రైతులకు సాగునీరుతో పాటు ప్రజలకు తాగునీటి సమస్యలు తీరుతాయని టీమాస్ జిల్లా స్టీరింగ్‌కమిటి సభ్యుడు సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రెడ్యాల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన టీమాస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నేరు వాగుపై చెక్‌డ్యాం లేకపోవడంతో నీటి నిల్వ లేకుండాపోయి రైతుల పంటలకు నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. డ్యాం నిర్మిస్తే రెండు పంటలు పండటంతో పాటు ఈ ప్రాంతంతా సస్యశ్యామలం అవుతుందన్నారు. సమావేశంలో దుడ్డెల రాంమూర్తి, నందిపాటి కిరణ్, పోటయ్య, చిన్న వీరన్న, కొండల్, చరిత, లక్ష్మి, లక్ష్మయ్య, మల్లయ్య, యాకుబ్, రాములు, మునేందర్ పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్షను జయప్రదం చేయండి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 5 : గజ్వేల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 7న జరిగే ఆయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) సంఘం నాయకులు వీరన్న, శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ మండలం వేంనూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్‌తో తలపెట్టిన ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అశోక్, ఉపేందర్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకోవాలి

బీజేపీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆందోళన



మహబూబాబాద్ బీజేపీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 5: ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. సదరు డిమాండ్‌తో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పీరయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని హామి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు దాన్ని తుంగలో తొక్కారని మండిపడ్డారు. వర్గీకరణ బిల్లును ఆమోదించకుంటే ఏపీ, తెలంగాణల్లో బీజేపీకి ఎదురు గాలి తప్పదని హెచ్చరించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సురుగు ఐలయ్య, గుండెపాక ఉప్పలయ్య, డి. కనకయ్య, పి. సోమయ్య, భిక్షపతి, రేణుక, పద్మ, ప్రవీణ్, కైకా, లక్ష్మి, రాఘవులు, సతీష్ పాల్గొన్నారు.

'పన్నెండు గంటల విద్యుత్‌ను అందించాలి'

దంతాలపల్లి, జనవరి5: 24గంటల విద్యుత్‌ను నిలిపివేసి 12 గంటల విద్యుత్‌ను పగలు మాత్రమే అందించాలని రైతులు పోటట్యానాయక్, వెంకన్ననాయక్, భద్రునాయక్‌లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ 24 గంటల కరెంట్‌తో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. దీంతో వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం 12 గంటల విద్యుత్‌ను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో చత్రు, బాలాజీనాయక్, వెంకన్న, పన్య తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల ఆందోళన

కామారెడ్డి జిల్లాలో వీఆర్‌ఏ సాయిలు హత్యపై నల్లబ్యాడ్జీలతో నిరసన

తొర్రూరు, జనవరి 5: పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం వీఆర్‌ఏలు, రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారెగామ్ గ్రామ శివారులో వీఆర్‌ఏ బోయిని సాయిలును ఇసుక మాఫీయా ట్రాక్టర్‌తో ఢీ కొట్టి చంపడం దారుణమన్నారు. ఇసుక మాఫీయా ఆగడాలను అడ్డుకోవడానికి వెళ్లిన సిబ్బందిపై దాడులు పెరిగి పోతున్నాయన్నారు. రెవెన్యూ సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు. మృతి చెందిన వీఆర్‌ఏ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి అందించారు. వీఆర్‌ఏల ఆందోళనకు వీఆర్‌వోలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎమ్డీ యాకూబ్, నాయకులు యాక య్య, శ్రావణ్ కుమార్, నర్మద, మురళి, ప్రవీణ్, వణిత, శిరిష, వీఆర్‌వోల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జోగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉప్పలయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

తాడిపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

దంతాలపల్లి, జనవరి5: మండలంలోని బీరిశెట్టిగూడెంకు చెందిన గీత కార్మికుడు లింగాల మదార్ శుక్రవారం ఉదయం తాడి చెట్టుపై నుంచ పడి తీవ్ర గాయాలపాలైయ్యాడు. స్థానికుల కథనం ప్రకారం మదార్ ఉదయం పూట తాడి చెట్లు ఎక్కేందుకు వనాలకు వెళ్లగా చెట్టుపై ప్రమాదవశాత్తు జారీ పడడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగానే ఉందని బంధువులు తెలిపారు.

8న జీయర్ స్వామి రాక

చిన్నగూడూరు, జనవరి 5 : శ్రీరామనుజ సహస్రాబ్ది కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈ నెల 8న శ్రీశ్రీశ్రీ రామానుజ దేవనాద జీయర్‌స్వామి వారు చిన్నగూడూరు, మరిపెడ, కురవి తదితర మండలాల్లోని వైష్ణవ ఆలయాల్లో పర్యటించనున్నట్లు వికాస తరంగిణి నిర్వహకులు,అర్చకులు శ్రీ పరాశర భట్టార్‌స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దీవేనలు అందుకోవాలన్నారు.

'నిర్మించుకున్న మరుగుదొడ్లుకు బిల్లులు ఇవ్వాలి'

మరిపెడ, జనవరి 5: ఉపాధి హామీ పథకంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మించుకున్న వాటికి తక్షణమే బిల్లులు చెల్లించాలని టీ-మాస్ మండల కమిటీ సభ్యుడు దుండి వీరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఎల్లంపేట, వీరారం గ్రామాల్లో టీ-మాస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మించుకున్న మరుగుదొడ్లుకు బిల్లులు రాకపోవడంతో కొందరు మధ్యలో నిలిపివేశారన్నారు. అంతేకాక ఇంకుడు గుంతలు, ఉపాధి హామీ కూలీలకు బిల్లులు కూడ రాలేదన్నారు. కార్యక్రమంలో శ్రీను, అంజి రామయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అయుత ధర్మ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



పెద్దవంగర ప్రభుత్వ పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరస్తున్న సీపీఎస్‌ఈయూ నాయకులు

నర్సింహులపేట, జనవరి 5: తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్ ఈయూ) మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట 7న సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మ దీక్ష కార్యక్రమం పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు యెనగాండ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు కోసం నిర్వహించతలపెట్టిన అయుత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కేదారి, జిల్లా బాధ్యులు ఏ వెంకట్రెడ్డి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎర్ర పూర్ణచందర్, బోనగిరి రాములు, మోతే శ్రీనివాస్, స్రవంతి, శ్రావణి పాల్గొన్నారు.

పెద్దవంగరలో...

పెద్దవంగర, జనవరి5: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్)రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించనున్న అయుత ధర్మ దీక్ష పోస్టర్, కరపత్రాలను మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. అ సంఘం మండల బాధ్యుడు ఏశబోయిన వెంకన్న మాట్లాడుతూ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ రఫి, రవీందర్‌రెడ్డి, జనార్దన్, కరుణాకర్‌రెడ్డి, నవీన్, శేఖర్, యాకయ్య, ఉమారాణి, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

'ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన చేయాలి'

నర్సింహులపేట, జనవరి 5: సర్కారు బడుల్లో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన చేయాలని మండల విద్యాశాఖ అధికారి కె రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైస్కూల్‌లో జరిగిన హెచ్‌ఎంల సమీక్షా సమావేశంలో ఉమ్మడి మండలంలోని అన్ని పాఠశాలల స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగు పరిచి విద్యార్థులకు సలువైన పద్ధతిలో విద్యనందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంను ఆదేశించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్, కేజీవీబీ ప్రిన్సిపాళ్లు ఆనంద బాబు, స్వప్న, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

విధి నిర్వహణలో సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలెపాక వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్సీలో ఎంఈవో కె రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా విద్యావ్యవస్థను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగరాజు, ప్రశాంత్, కిరణ్, యాకయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో కె రమేష్

మజీద్‌లో సీసీ కెమెరా ఏర్పాటు

మరిపెడ, జనవరి 5: మజీద్‌లో సీసీ కెమెరాను తొర్రూర్ డిఎస్పీ రాజారత్నం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దేవాలయాలు, చర్చీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వీటి ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తోడ్పాడతాయన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనువాస్, ఎస్సై ప్రసాదరావు, మౌలాన, మక్సూద్, లతీఫ్ పాల్గొన్నారు.

'క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థుల్లో సృజనాత్మకత'

తొర్రూరు, జనవరి 5: ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమీపంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో క్షేత్రస్థాయి పర్యటనతో విద్యార్థుల్లో అవగాహన పెరుగుతుందని ఎంఈవో మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారం అమ్మాపురం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు పట్టణ కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలతో అవగాహన పెంచడానికే సర్వశిక్ష అభియాన్ నిధుల ద్వారా 5వ తరగతి లోపు విద్యార్థులకు పర్యటనలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'విద్యారంగానికి జీవం పోస్తున్న ప్రభుత్వం'

చిన్నగూడూరు, జనవరి 5: గత ప్రభుత్వాలతో పోలిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం జీవం పోసుకుందని ఆ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ నాయకులు దుండి మురళి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్వీ సంఘీభావ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతీ మండలంలో గురుకులంతో పాటు సాంఘిక సంక్షేమ వసతిగృహాలు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ బోధన చేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోనే డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో నెలకొల్పిన గురుకుల, మోడల్ పాఠశాలల విద్యార్థులు చదువుతో పాటు వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు బాణోతు సురేష్‌నాయక్, బాలక్రిష్ణ,వెంకన్న, గుడె నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

పెద్దవంగర, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన రుణాల లబ్దిదారులను శుక్రవారం ఎంపిక చేశారు. చిట్యాల సర్పంచ్ బానోత్ జమునా, ఎంపీటీసీ రహీమ్ అధ్యక్షతన గ్రామాపంచాయతీ కార్యదర్శి నిశాంత్ ఆధ్వర్యంలో గ్రామాసభలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, సోమన్న, రామచంద్రు వెంకన్న గ్రామాస్థులు తదితరులు పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

తొర్రూరు, జనవరి 5: పట్టణ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శుక్రవార నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ కర్నె సోమయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరును వ్యాపార రంగంలో ముందు నిలుపడానికి వ్యాపారులంతా కృషి చేయాలని కోరారు. ఇటీవల మృతి చెందిన చాంబర్ మాజీ అధ్యక్షుడు బి. సత్తయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బిజ్జాల అనిల్ కుమార్, నాయకులు మచ్చ సురేష్, చిదిరాల శ్రీనివాస్, రేగూరి నర్సయ్య, సోమయ్య, గుండాల నర్సయ్య, మోహన్‌రెడ్డి, సోమేశ్వర్, పెరుమాండ్లచక్రపాణి, యాకూబ్, జగదీశ్వర్, మదు, రాజు, అన్వర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

ఎస్‌టీయూ ఆధ్వర్యంలో : ఎస్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌ను తొర్రూరు ఆర్‌డీవో కృష్ణవేణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో మహంకాళి బుచ్చయ్య, ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కె. సుధాకారచారి, నాయకులు చంద్రమౌళి, యాకయ్య, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గోదాదేవికి కుంకుమ పూజలు


గార్లలో గోదాదేవికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గార్ల, జనవరి 5 : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గార్ల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం గోదాదేవి లక్ష్మీ అమ్మవారికి అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతంలతో అభిషేకం జరిపించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. వివిద రకాల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి పూజా మండపంలో ప్రతిష్ఠింప చేశారు. కుంకుమ పూజలతో మహిళలు అమ్మవారికి మంగళహారుతులు ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు గోదాదేవి అమ్మవారి పాశురాన్ని చదివి భక్తులచే పాడించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమలు సమర్పించుకున్నారు. కార్ర్యమంలో పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, ఎద్దు కరుణ, ఊరుగొండ కళ్యాణి, జి రమాదేవి, కానాల మంగమ్మ, చంద్రమ్మ, సరస్వతి, చల్లా సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


కొత్తగూడలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

కొత్తగూడ, జనవరి5: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఈసం నర్సింగరావు, జిల్లా నాయకుడు మొల్కం వీరస్వామి, మండల అధ్యక్షుడు తుర్స సురేందర్, ప్రధాన కార్యదర్శి వాసం కిసిందర్, తుర్స శ్రీరాములు, నర్సయ్య, చుంచ శ్రీను పాల్గొన్నారు.

'లంబాడాలపై దుష్ప్రచారం తగదు'

బయ్యారం, జనవరి 5 : జిల్లాలో 144సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ పలువురు ఆదివాసీ ఉపాధ్యాయులు తుడుందెబ్బ ఆధ్వర్యంలో బయ్యారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలిగించాలంటూ దుష్ప్రచారం చేయటం సరికాదని సేవాలాల్ సేన జిల్లా ప్రధానకార్యదర్శి భూక్య రవినాయక్ పేర్కొన్నారు. బయ్యారంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపడుతూ తెగలను రెచ్చగొట్టె రీతిలో వ్యవహరించడం సరైంది కాదన్నారు. లంబాడీల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సమావేశంలో నాయకులు రవీందర్, సురేష్, వీరన్న, సుమన్ పాల్గొన్నారు.

వీఆర్ఏ హత్యకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు


గార్ల నెహ్రూ సెంటర్‌లో గ్రామసేవకులు రాస్తారోకో చేస్తున్న దృశ్యం

గార్ల, జనవరి 5 : కామారెడ్డి జిల్లాలో జరిగిన వీఆర్ఏ బోయిన సాయిలు హత్యకు ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు డిమాండ్ చేశారు. హత్యను నిరసిస్తు శుక్రవారం గార్లలో గ్రామ సేవకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు మాట్లాడుతూ ఇసుక మాఫియాతో ఉన్నతాధికారులు కుమ్మక్కై సిబ్బందిని బలి చేస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డి జిల్లా పిట్టం మండలం కారెగాం గ్రామలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ట్రాక్టర్లను పట్టుకునేందుకు వీఆర్ఏను పంపించి హత్యకు కారణమయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ విధుల్లో పనిచేస్తున్న చిరుద్యోగులపై ఇసుక మాఫియా చేస్తున్న దురాగాతాలకు అడ్డుకట్ట వేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామన్నారు. ఇసుక మాఫియా చేతిలో దారుణ హత్యకు గురైన సాయిలు కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం, ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని రాములు డిమాండ్ చేశారు. రాస్తారోకో అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రామసేవకుల సంఘం జిల్లా నాయకులు ఇస్తారీ, వెంగళ రావు, రాజు, అరుణ, యమున, వి శ్రీనులు పాల్గొనగా వీరికి వీఆర్‌వోల సంఘం నాయకులు టి శివ, రామచంద్రు నాయక్, రాములు, శివరామ కృష్ణ మద్దతు పలికారు.

బయ్యారంలో...

బయ్యారం, జనవరి 5 : కామారెడ్డి జిల్లాలో వీఆర్ఏగా విధులు నిర్వర్తిస్తున్న సాయిలును హతమార్చిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొప్పెర వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయిలును ఇసుక మాఫియా ట్రాక్టర్ ఎక్కించి అతిదారుణంగా హతమార్చడాన్ని నిరసిస్తూ శుక్రవారం వీఆర్ఏలు తహసీల్దార్ రాధాక్రిష్ణమూర్తికి వినతి పత్రం అందజేశారు. సాయిలు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు దామోదర్, రాంబాబు, మంగీలాల్, అరుణ, శివ, జ్యోతి, శ్రీదేవి, బేబి, సుమన్ పాల్గొన్నారు.

'అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి'

గార్ల, జనవరి 5 : గజ్వేల్ 7న నిర్వహించే అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ఈయూ రాష్ట్ర నాయకుడు జి శ్రీనివాస్ నాయక్ శుక్రవారం పిలుపు నిచ్చారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు ధర్మయుద్ధంలో ప్రతీ ఉద్యోగి కలిసి రావాలని కోరారు.

దోమతెరల పంపిణీ

బయ్యారం, జనవరి 5 : మండలంలోని గంధంపల్లి పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం పలువురురి దోమతెరలు పంపిణీ చేశారు. ఈ దోమతెరలను ఎంపీపీ జయశ్రీ చేతుల మీదిగా ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు కీటకాల భారిన పడి అనారోగ్యానికి గురికాకుండా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న దోమతెరలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు గోపాల్, వైద్యధికారి రాజేంద్రప్రసాద్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక


రవి

కొత్తగూడ, జనవరి 5: టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సంజీవ ఆధ్వర్యంలో కొత్తగూడలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మిడతపల్లి రవి, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల రవి, ఉపాధ్యక్షుడిగా ఐత భాస్కర్, కార్యదర్శిగా కొమ్ము వినయ్, అధికార ప్రతినిధిగా శ్రీను, కోశాధికారిగా వస్కుల సుధాకర్ ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కత్తి వెంకన్న, బొక్క ప్రశాంత్ రాంచందర్, ప్రశాంత్, శంకర్, మహేష్ పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

బయ్యారం, జనవరి 5 : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని టీఎస్‌టీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుటుంబరావు, రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో శుక్రవారం వారు మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్ ద్వారా పదోన్నతులు, బదిలీలకు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. నూతన పీఆర్సీ కమిటీని త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. భాషా పండితులు, పీఈటీ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు, సంఘ బాధ్యులు శివనాయక్, ఈరునాయక్, రంగన్న, కిరణ్‌సింగ్, రవీందర్, వీర్య, కిషన్, బిచ్చ, బాలు భద్రులు పాల్గొన్నారు.

'రాంపురం చేపల చెరువులపై రాద్ధాంతం తగదు'

గార్ల, జనవరి 5 : రాంపురం చేపల చెరువులపై రాద్దాంతం చేయడం తగదని ఆ గ్రామ మత్స్య సొసైటీ చైర్మన్ తురుక గురువయ్య అన్నారు. రాంపురంలో శుక్రవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాంపురంలోని నాల్గు చెరువులు ముదిరాజ్ మత్స్య సొసైటీకి అప్పగిస్తు ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. దానిలో భాగంగానే చేప పిల్లలను సరఫరా చేసి అధికారుల సమక్షంలో చెరువులను తమ సొసైటీకి అప్పగించారని తెలిపారు. కొందరు స్వార్ధంతో కావాలని చేపల చెరువులపై వివాదం సృష్టిస్తున్నారని వాటిని మానుకోవాలని హితవు పలికారు. మత్స్యశాఖలో తమ సొసైటి రిజిస్టర్ అయినందున తమకే చెరువులపై హక్కుందని అన్నారు. ఈ సమావేశంలో మత్స్య శాఖ సెక్రటరీ సిరమర్తి శ్రీను, డైరెక్టర్లు సిరిమర్తి రవి, వీరన్న, ఎన్ వెంకయ్య, సరవయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌కు 233 దరఖాస్తులు : సీఐ

బయ్యారం, జనవరి 5 : జిల్లా కేంద్రంలో ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నుంచి సుమారు 2నెలల పాటు జరిగే ఉచిత పోలీస్ కానిస్టేబుల్ కోచింగ్‌కు బయ్యారం సీఐ రమేష్ నిరుద్యోగ యువతను కౌన్సెలింగ్ ద్వారా సమాయత్తపరిచారు. బయ్యారం సర్కిల్ పరిధిలో మొత్తం 233 ధరఖాస్తులు రాగా.. అందులో బయ్యారం పోలీస్‌స్టేషన్ పరిధిలో 118, గార్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 115 ధరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే దరఖాస్తులు చేసుకున్న పలువురు నిరుద్యోగులకు శుక్రవారం బయ్యారం సర్కిల్ కార్యాలయంలో అభ్యర్థులకు పోలీసుశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రతీ ఒక్కరు ఉచిత కోచింగ్‌ను సద్వినియోగపరుచుకోవాలని సీఐ సూచించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ


జడ శ్రీను, షేక్ రజాలీ

గార్ల, జనవరి 5 : భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) మండల కమిటీని శుక్రవారం గార్లలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జడ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా షేక్ రజాలీ, ఉపాధ్యక్షుడిగా యేసు, సహాయ కార్యదర్శిగా మౌలానా, కోశాధికారిగా కత్తి యాదగిరిలతో పాటు మరో 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. మహాసభలో సీఐటీయు జిల్లా నాయకుడు ఎం గిరి ప్రసాద్, ఏ వీరస్వామి, నాయకులు రాంబాబు, లాలు, నగేష్, నాగరాజు, మధవరావు, ఎల్లయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

కొత్తగూడ, జనవరి 5: పేదల సామజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు నిర్మూలించటంలో, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కుంట ఉపేందర్ ఆరోపించారు. కొత్తగూడెంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇవ్వాలన్నారు. రేషన్ షాపుల ద్వారా 24రకాల వస్తువులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 7న కొత్తగూడలో నిర్వహించే టీమాస్ మండల సన్నాహక సమావేశంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కుర్ర మహేష్, పసుల గట్టయ్య, పెనుక రాంచందర్, పోతుగంటి లక్ష్మయ్య, జిమ్మిడి శ్రీనివాస్, ముదురుకోల వెంకన్న, భరత్ పాల్గొన్నారు.


కురవి మండలం తాళ్లసంకీసలో టీమాస్ సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌నాయక్

● **కురవి,జనవరి 5:** ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని టీమాస్ మండల నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. కురవి మండలం తాళ్లసంకీసలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూ రు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ టీమాస్ కన్వీనర్‌గా మొగిలి వీరన్న, చైర్మన్‌గా ఇనుగుర్తి దేవయ్య, సభ్యులుగా ఎర్రసంగి వెంకన్న, రమేష్, ఉప్పలయ్య, బి.వీరన్న, ఉపేందర్, సీహెచ్ రమేష్, ప్రశాంత్, వెంకటేష్, ప్రభాకర్, ఉప్పలయ్యలను ఎన్నుకున్నారు.





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెఱ్ఱివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడుతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.


జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితానిర్థం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe, duck, doll, globe, block, green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ________
2. IRF ________
3. RICME ________
4. MMCOISIONRE ________
5. SPINEORCT ________


దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), జతపరచండి: 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. జంబ్లింగ్ వర్డ్స్ : 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, పొడుపు కథ : మేఘం, జంతర్‌మంతర్ : 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

వాసవి క్లబ్ సేవలను విస్తృతం చేయాలి

జేసీ దామోదర్‌రెడ్డి

మహబూబాబాద్‌టౌన్, జనవరి 5 : మానవసేవే మాధవసేవని, ప్రపంచ వ్యాప్తంగా వాసవి క్లబ్‌సేవలు అమోఘనీయమని వాటిని మరింత విస్తృత పర్చాలని జిల్లా జాయింట్ కట్యూకారి దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక శ్రీవాసవి కన్యకపరమేశ్వరి దేవాలయంలో వాసవిక్లబ్ కపుల్స్ మానుకోట శాఖ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. అధ్యక్షులు వేంశెట్టి విద్యాసాగర్ సత్యవతి, కార్యదర్శి, బొల్లం శ్రీనివాస్ మాధవి, కోశాధికారి మాశెట్టి అంబరీష శైలజచే వాసవి క్లబ్ గవర్నర్ గుండా ప్రకాశ్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యవర్గం సభ్యులతో రీజియన్ చైర్మన్ వల్లాల రమేష్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జేసీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కుల, మత బేదం లేకుండా అన్ని వర్గాల వారికి సేవలు అందించడంలో వాసవి క్లబ్ ముందంజలో ఉందని చెప్పారు. భారతదేశంలో స్థాపించబడిన క్లబ్‌సేవల పరంగా విశ్వవ్యాప్తమైందని పేర్కొన్నారు. గ్రామాల్లో కూడ సేవలను విస్తరించాలని చెప్పారు. అనంతరం నిరుపేదల మహిళలకు దుప్పట్ల పంపిణీ, వికలాంగురాలు దారవత్ జ్యోతికి విద్యాభివృద్ధికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో క్లబ్‌ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మాలే యోగేశ్వర్‌రావు, పాల మదన్ మోహన్, తోర్నాల నగేష్, కృష్ణమూర్తి, దాసు, రామకృష్ణ, రమేష్, నళినికుమార్, మల్లికార్జున్, వీరన్న, లక్ష్మినారాయణ, విజయ్ కుమార్, జగదీశ్వర్ పాల్గొన్నారు.



మహబూబాబాద్‌లో వాసవిక్లబ్ కపుల్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార సమావేశంలో మాట్లాడుతున్న జేసీ దామోదర్ రెడ్డి

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రగతి సాధించని వారిపై చర్యలు తప్పవు : జేసీ దామోదర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 5 : జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కట్యూకారి దామోదర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం మండలాల వారిగా మరుగుదొడ్ల నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో ఎస్బీఎం, ఈజీఎస్, ఎన్‌బీఏ పథకాల కింద 89,659 మరుగుదొడ్ల నిర్మాణాలు మంజూరి కాగా అందులో 16,713 మరుగుదొడ్లు నిర్మించగా, 46,650 మరుగుదొడ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఇంకా 16,713 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని వాటి ఫోటో కాప్చర్ చేసి వెంటనే ప్రారంభించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో మహబూబాబాద్, నర్సింహులపేట, కురవి మండలాలు ప్రగతి సాధించి మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయని కేసముద్రం, తొర్రూరు, గార్ల మండలాలు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. ఫోటో కాప్చరింగ్‌లో తొర్రూరు, మహబూబాబాద్, కురవి మొదటి మూడు స్థానాల్లో ఉండగా గార్ల, మరిపెడ, బయ్యారంలో చివరి స్థానాల్లో ఉన్నాయన్నారు. ప్రతి వారం సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికి తగిన పురోగతి సాధించకపోవడం బాధకరమన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాల బిల్లుల చెల్లింపుల కోసం ప్రతి మండలానికి రూ. 10 లక్షలు ముందస్తుగా జిల్లా కలెక్టర్ మంజూరి చేశారని చెప్పారు. అధికారులు అలసత్యం వీడి చిత్తశుద్ధితో నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలన్నారు. వచ్చే నెలల్లో ప్రగతి సాధించిన వారిపై తగుచర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించాలన్నారు. 02 అక్టోబర్ 2018 నాటికి బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో గణేష్, జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, వీరేశం, మనోహర్, గౌస్ హైదర్, ఎంపీడీవోలు, ఈవోపీఆర్డీలు పాల్గొన్నారు.

